ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుల గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మఘంట

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 301 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | మంగళవారం 27 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

Circulated by: Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

### మధ్యప్రాచ్యానికి మారిన భారత చమురు కొనుగోళ్లు

భారత్ ముడి చమురు కొనుగోలు విధానాల్లో మార్పులు చేస్తోంది. అమెరికా ఆంక్షల కారణంగా రష్యా చమురు కొనుగోలు క్లిష్టంగా మారిన నేపథ్యంలో భారత్ ఇప్పుడు సురక్షితమైన వనరులను ఎంచుకుంటోంది. రియల్ టైమ్ అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ డేటా ప్రకారం, రష్యన్ ముడి చమురు దిగుమతి జనవరి మొదటి మూడు వారాల్లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది, ఇది గత నెలలో సగటున 1.21 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది.

### త్వరలో యాపిల్ డిజిటల్ చెల్లింపుల సేవలు ప్రారంభం

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ప్రధానంగా యూపీఐ లాంటి డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ కారణంగా లావాదేవీలు అత్యంత సులభంగా, త్వరగా జరుగుతున్నాయి. అయితే, ఈ విభాగంలో దేశీయంగా ఇప్పటికీ గూగుల్, మెటా, అమెజాన్ లాంటి గ్లోబల్ కంపెనీలు, ఫోన్‌పే, పేటీఎమ్, భారత్‌పే లాంటి దేశీయ చెల్లింపుల యాప్‌ల హవా జోరుగా సాగుతోంది.




## రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

### భిన్నత్వంలో ఏకత్వం..

- తలపాగాతో సందేశమిచ్చిన ప్రధాని మోదీ
- 77వ గణతంత్ర వేడుకల్లో రాజస్థానీ తరహా తలపాగాతో ప్రధాని
- ఎరుపు రంగు టై-డై వస్త్రంపై బంగారు జరీ వర్క్‌తో ప్రత్యేక ఆకర్షణ
- ప్రతి ఏటా విభిన్న సంస్కృతులకు ప్రతీకగా తలపాగాలు ధరిస్తున్న మోదీ
- గతేడాది ఎరుపు, పసుపు రంగుల బాంధేజ్ తలపాగా ధరించిన ప్రధాని



# గ్లోబల్ స్కిల్‌హబ్‌గా తెలంగాణ

"మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ ముందుకు సాగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. రైజింగ్ తెలంగాణ-2047 సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.


### జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్

- తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క
- "మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ సాగుతోంది
- ప్రజాప్రభుత్వం ఇటీవలే రైజింగ్ తెలంగాణ డాక్యుమెంట్ ఆవిష్కరించింది
- తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్
- అసెంబ్లీ, మండలి, సచివాలయంలోనూ రిపబ్లిక్ డే సంబరాలు



హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర సచివాలయంతో పాటు జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో దేశభక్తి వాతావరణం - మిగతా3లో



### రష్యాలో కార్మికుల కొరత..

- భారీగా భారతీయుల నియామకానికి రంగం సిద్ధం
- కార్మికుల కొరతతో రష్యాలో భారీగా భారతీయ నియామకాలు
- ఈ ఏడాది 40,000 మందిని తీసుకోనున్నట్లు అంచనా
- కార్మికుల తరలింపుపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు
- రష్యాలో 30 లక్షల మంది నైపుణ్య నిపుణుల కొరత



### భారత్ తో ట్రేడ్ డీల్‌కు ఆ ముగ్గురూ అడ్డుపడ్డారు

- ట్రంప్ పై సెనేటర్ విమర్శలు
- ట్రంప్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు
- అధ్యక్షుడిపై ఆరోపణలు గుప్పించిన టెక్సస్ సెనేటర్ టెడ్ క్రూజ్
- టారిఫ్‌లు వద్దన్నందుకు ట్రంప్ తనపై అరిచాడని వెల్లడి

# ఇందిరమ్మ ఇళ్లపై గుడ్‌న్యూస్



- త్వరలో వారికి స్థలంతో పాటు ఇళ్లు ఫ్రీ..
- పట్టణ ప్రాంతాల్లోని పేదలకు త్వరలో ఉచితంగా 72 గజాల స్థలం
- తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షల మంది అర్హులు ఎదురుచూస్తున్నారు
- తమకు ప్రభుత్వం నుంచి ఎప్పుడెప్పుడు మంజూరు అవుతాయా అని కళ్లు కాయలు కాసేలా చూస్తున్నారు
- వీరికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది
- త్వరలో వారికి ఇంటి స్థలంతో పాటు ఇళ్లను మంజూరు చేయనుంది

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హులైనవారికి కొత్త ఇళ్లను మంజూరు చేస్తోంది. దశలవారీగా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తూ నిధులు విడుదల చేస్తోంది. ఇళ్లు పూర్తయ్యే దశలను బట్టి ప్రతీవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తోంది. ప్రస్తుతం గ్రామాలు, పట్టణాల్లో ఇల్లు కట్టుకోవాలనుకునేవారికి లబ్ధి చేకూర్చుతుండగా.. త్వరలో నగరాల్లో ఉంటున్నవారికి కూడా ఇళ్లను - మిగతా3లో



### హైదరాబాద్‌లో చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

- కూకట్‌పల్లిలో మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి
- ఇద్దరు కుమార్తెలతో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఘటన
- బాలిక మెడకు చుట్టుకుని కిందపడి అక్కడికక్కడే మృతి

హైదరాబాద్

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు - మిగతా3లో




### తగ్గనున్న కార్ల ధరలు!

- భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..
- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

# కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

- కర్తవ్యపథ్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు
- వేడుకలపై పూలవర్షం కురిపించిన 4 ఎంఐ-17 హెలికాప్టర్లు
- పరేడ్‌లో పాల్గొన్న ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక బృందం
- ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించిన త్రివిధదళాలు



## సంపాదకీయం


# ఓటరు చైతన్యమే.. ప్రజాస్వామ్యానికి దన్ను

ప్రజాస్వామ్యం అనేది కేవలం ఒక రాజకీయ వ్యవస్థ మాత్రమే కాదు.. అది ప్రజల చైతన్యానికి ప్రతిరూపం. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిది మన ఓటు హక్కు. ఈ ఓటు హక్కు అనేది భారతదేశంలాంటి వైవిధ్యాలు గల దేశంలో సాధారణ హక్కు మాత్రమే కాదు, ప్రజల చేతుల్లో ఉన్న సార్వభౌమాధికారం. అంబేద్కర్ లాంటి మహనీయుడు ఓటు హక్కును ఒక ఆయుధంగా అభివర్ణించారు. 'ఓటు అనేది ప్రజల చేతికి ఒక కత్తి (ఆయుధం) వంటిది. దీని ద్వారా వారు తమ హక్కులను, స్వేచ్ఛను కాపాడుకోవడమే కాకుండా, సమాజంలో సామాజిక, ఆర్థిక మార్పులను కూడా తీసుకురాగలరు' అని ఆయన విశ్వసించారు. భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించింది. ఇది రాజ్యాంగ నిర్మాతలు ప్రజలపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. చదువు, సంపద, కులం, మతం, లింగం వంటి భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి ఒకే ఓటు విలువ ఉండటం భారత ప్రజాస్వామ్యానికి గొప్ప బలం. ఓటు ద్వారా ప్రజలు తమ పాలకులను మాత్రమే కాదు, దేశం, రాష్ట్రాల భవిష్యత్తును నిర్ణయించే అధికారం కూడా తమ చేతుల్లోనే ఉంచుకుంటారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలు, సమస్యలు ప్రభుత్వ విధానాల్లో ప్రతిబింబించాలంటే ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలి. 'నా ఓటు ఫలితాలను మారుస్తుందా?' అని తేలిగ్గా తీసుకోవద్దు. ఒక్క ఓటు తేడాతో ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి గారు అధికారాన్ని కోల్పోయిన సందర్భం చరిత్రలో ఉంది. 'నేనొక్కడినే ఓటేయకపోతే కొంపలు మునుగుతాయా?' అని అనుకోవద్దు. నిజంగానే కొంపలు మునుగుతాయి.. ఆ మాటకొస్తే దేశాలు, రాష్ట్రాలే మునుగుతాయి. ఒక డాక్టర్ తప్పు చేస్తే ఒక రోగి మాత్రమే చనిపోతాడు. కానీ ఒక రాజకీయ నాయకుడు తప్పు చేస్తే లక్షలాది మంది భవిష్యత్తుపై దాని ప్రభావం పడుతుంది. ప్రజలు ఓటు వేయడం వల్లే ప్రభుత్వం ప్రజలకు బాధ్యతగా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయినప్పటికీ నేటి సమాజంలో చాలా మంది ఓటు వేయడాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాకుండా ఒక బాధ్యత అని ప్రతి ఒక్కరూ భావించాలి. ప్రజలు ఎన్నికల్లో పాల్గొనకపోతే ప్రజాస్వామ్యం బలహీనంగా మారే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో కొద్దిమంది మాత్రమే ఓటు వేయడం వల్ల వారి అభిప్రాయాలే ప్రభుత్వ నిర్ణయాలపై ప్రభావం చూపుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. చరిత్రను పరిశీలిస్తే ఓటు హక్కు కోసం అనేక ఉద్యమాలు జరిగాయి. మహిళలు, అణగారిన వర్గాలు చాలా కాలం పాటు తమ హక్కుల కోసం పోరాటం చేశారు. ఓటు ద్వారా సామాజిక మార్పు సాధ్యమని ఈ ఉద్యమాలు స్పష్టంగా నిరూపించాయి. అయినా నేటి యువతలో ఓటు ప్రాధాన్యతపై సరైన అవగాహన లేకపోవడం బాధాకరం. పేదరికం, నిరుద్యోగం, విద్య, ఆరోగ్యం వంటి సమస్యల పరిష్కారానికి సరైన నాయకులను ఎన్నుకోవడం అత్యంత అవసరం. అయినా కొంతమంది 'ఓటు వేయడం వల్ల ఏమి మారుతుంది?' అనే భావనతో ఎన్నికలకు దూరంగా ఉంటున్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలు పెరుగుతుండటం ఓటు పవిత్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రజల సంకల్పం కాకుండా ప్రలోభాలే ఫలితాలను నిర్ణయిస్తే పాలనపై విశ్వాసం దెబ్బతింటుంది. కుల, మత రాజకీయాలు కూడా ఓటు సంస్కృతిని దెబ్బతీస్తున్నాయి. అభివృద్ధి, పరిపాలనా సామర్థ్యం కంటే సామాజిక గుర్తింపులే ప్రాధాన్యం పొందడం సమాజాన్ని విభజన దిశగా నడిపిస్తోంది. దీని వల్ల ప్రజాస్వామ్య చర్చల స్థాయి తగ్గిపోతోంది. 1951–52లో జరిగిన తొలి సాధారణ ఎన్నికలు భారత ప్రజాస్వామ్యానికి ఒక చారిత్రక ఘట్టం. అక్షరాస్యత తక్కువగా ఉన్నప్పటికీ సుమారు 45 శాతం ఓటింగ్ నమోదు కావడం రాజ్యాంగంపై ప్రజల విశ్వాసాన్ని చాటింది. 1977 ఎన్నికలు ఓటు శక్తిని దేశానికి మరోసారి గుర్తుచేశాయి. అత్యవసర పరిస్థితి అనంతరం ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొని తమ అసంతృప్తిని బ్యాలెట్ ద్వారా వ్యక్తం చేశారు. 1990లలో ప్రాంతీయ పార్టీల ఉద్భవం, కూటమి రాజకీయాలు ఓటర్ల ఆసక్తిని మరింత పెంచాయి. ఇటీవలి 2014, 2019 ఎన్నికల్లో ఓటింగ్ శాతం చరిత్రాత్మక స్థాయికి చేరింది. మహిళలు, గ్రామీణ ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రజాస్వామ్యానికి సానుకూల సంకేతం. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయ చర్చల దిశను మార్చిన ప్రధాన సాధనం సోషల్ మీడియా. ఇది సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా తొలిసారి ఓటు వేయబోయే యువతకు ఇది రాజకీయ ప్రవేశ ద్వారంగా మారింది. అయితే తప్పుడు వార్తలు, అర్ధసత్యాలు, ఎడిట్ చేసిన వీడియోలు ఓటర్ల నిర్ణయాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. వైరల్ అయినదే నిజమన్న భావన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. అల్గారిథమ్ ప్రభావం వల్ల ఓటర్లు ఒకే అభిప్రాయ వలయంలో పరిమితమవుతున్నారు. డబ్బుతో నడిచే డిజిటల్ ప్రచారం, లక్షిత ప్రకటనలు, బాట్ ఖాతాలు ఎన్నికల సమానత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. సోషల్ మీడియా శత్రువూ కాదు, రక్షకుడూ కాదు; అది ఒక సాధనం మాత్రమే. దాన్ని ఎలా ఉపయోగిస్తున్నామన్నదే అసలు ప్రశ్న. ఎన్నికల కమిషన్‌తో పాటు సోషల్ మీడియా సంస్థలు తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలి. అంతకంటే ముఖ్యంగా ప్రజల్లో మీడియా లిటరసీ పెంపొందించాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి విషయాన్ని

# బహుముఖ ప్రజ్ఞాశాలి పోతుకూచి

పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. పద్య వచన గేయ కవిగా, రచయితగా, న్యాయవాదిగా, అనువాదకునిగా, పత్రికా రచయితగా, నటునిగా, నాటక కర్తగా, లఘు కవితా ప్రక్రియ ప్రారంభకునిగా, సాహితీ సంస్థల వ్యవస్థాపక బాధ్యునిగా, మహా సభల నిర్వాహకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా...ఇలా చెప్పుకుంటూ పోతే...అసమాన ప్రతిభ కనబరిచి, బహుముఖీన, అగణిత సేవలు అందించిన ప్రతిభాశాలి ఆయన. తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్రపురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. కథా రచయితగా దాదాపు 350 కథలు వ్రాశాడు. అయన కథలు ఆంధ్రపత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. అయన కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ, ఆంగ్ల భాషల్లోకి అనువదించ బడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. అయన ఐదు నవలలు వ్రాశాడు. "అన్వేషణ" నవలకు మద్రాసు తెలుగు భాషాసమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో "ఉపవాచకం"గా నిర్ణయించింది. "ఉదయ కిరణాలు" నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నవల 1967లో రష్యన్ భాషలోకి అనువదించ బడింది. ఏడురోజుల మజిలీ శృంగార రసప్రధానమైన నవల. చలమయ్య షష్టిపూర్తి, నీరజ ఆయన ఇతర నవలలు. పోతుకూచి సాంబశివరావు స్వయంగా నటుడు. నాటకకర్త కూడా. అయన వ్రాసిన హంతకులు నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీచే ఉత్తమ నాటకంగా ఎంపిక కాబడింది. "పల్లె కదిలింది" నాటకం ఆంధ్రదేశం నలుమూలలా ప్రదర్శించ బడింది. దొంగ–దొర, ఇదీ తంతు, ఏడు సున్నాలు, ప్రతి ధ్వనులు, పెళ్ళి పిలుపు, రెండు నాలికలు, అద్దెకొంపలో ఒక నెల, ఒన్ టూ త్రీ ఫోర్, ఏం ప్రేమలో ఏం గొడవలో, అంతరించే అంతరాలు, దీన్ దయాళ్‌గారి దేవుడిలో, సరిహద్దుల్లో, చుట్టాల రభస, అంత్య క్రియలు మొదలైనవి ఇతడు వ్రాసిన ప్రసిద్ధమైన నాటకాలు/నాటికలలో కొన్ని. ప్రతిధ్వనులు అనే నాటికల సంపుటి ప్రచురించాడు. పద్యకవిగా, వచనకవిగా, గేయకవిగా ప్రసిద్ధుడైనాడు. మొదటి పద్య రచన కాలేజీ పోటీలలో బహుమతి గెలుచుకొంది. రాసి–సిరా, అనురాగం – అను – రాగం, సాంబశివానందలహరి, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్య కిరణాలు మొదలైన కవితా సంపుటాలు పదికి పైగా వెలువరించాడు. అనేక కవితా సంకలానాల్లో, కవి సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నాడు. అనేక పత్రికల్లో కవితలు వెలువడ్డాయి. ఇతర భాషా సాహిత్య కవితలను తెలుగులోనికి అనువాదం చేశాడు. చుక్కలు అన్న నూతన "లఘు కవితా ప్రక్రియ"ను ప్రారంభించిన గొప్పతనం ఆయనదే. అనువాదకుడిగా గొప్ప కృషి చేశాడు. ఆలిండియా రేడియో నిర్వహించిన "జాతీయ కవి సమ్మేళనం", గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనాలలోని ఆంగ్ల కవితలు, కొంకణి, కన్నడ, ఒరియా, మరాఠి, హిందీ, నేపాలీ కవితలు అనేకం తెలుగులోకి అనువదించాడు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఆలిండియా అనువాదకుల వర్క్‌షాప్"లో ప్రముఖ పాత్ర వహించాడు. దక్షిణ భారత భాషలకు సంబంధించి సాహిత్య అకాడమీ నిర్వహించిన అనువాదకుల వర్క్‌షాప్‌లలో కూడా పోతుకూచి ప్రముఖంగా నిలిచాడు. అమెరికా రీజనల్ ఆఫీస్ (మద్రాస్) వారికి సంబంధించిన 'వాట్ డూ యు నో అబౌట్ లేబర్' అన్న పుస్తకాన్ని తెలుగులోనికి అనువాదం చేశాడు. నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి ఆంగ్ల బాల సాహిత్యాన్ని ఎక్కువ శాతం మేరకు తెలుగు లోకి అనువాదం చేసిన ఘనత ఆయనదే. కన్నడ రచయిత సి.కె.నాగరాజారావు రాసిన ప్రముఖ కన్నడ నాటకం 'సంకోలు బసవన్న' కూడా ఆంధ్రీకరించాడు. హిందీ భాషలో భీమసేన్ నిర్మల్ వ్రాసిన 'హిందీకి– అచ్ఛీ– కహా నియా'కు అనువాదం వెలువరించాడు. వచన కవితా రీతులను అనువాదాలతో సహా 1977లో ప్రచురించాడు. సాంబశివరావు కార్యక్రమాల నిర్వాహకుని గా పేరు తెచ్చుకున్నాడు. హైదరాబాదు సాహిత్య సంస్థ నిర్మాణ దక్షుడిగానే కాకుండా "నవ్య సాహితీ సమితి, ఆంధ్ర విశ్వసాహితి" అనే సంస్థలను నెల కొల్పాడు. "అఖిల భారత తెలుగు రచయితల మహాసభ" లను తొలిసారిగా 1960లో హైదరాబాదులో, 1963లో రాజమండ్రిలోన, 1967లో తిరుపతి, 1969,1971లలో తిరిగి హైదరాబాదులోను ఘనంగా నిర్వహించాడు. 1965లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహించాడు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు కార్యదర్శిగా పనిచేసి ఆసంస్థ వజ్రోత్సవాలు విజయ వంతంగా నడిపాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకడిగా ఉన్నాడు. ఇతనికి ఇతర సాహిత్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా సంఘ సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య నిర్వాహక మండలిలో సభ్యునిగా, కేంద్ర సాహిత్య అకాడెమీ సలహా సంఘ సభ్యుడిగా సేవలను అందించాడు. 1959లో బరోడాలో జరిగిన అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొన్నాడు. 1961లో మద్రాసులో యునెస్కో ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణ భారతదేశం తరపున పాల్గొన్నాడు. మారిషస్ దీవులలోని ఆంధ్రుల గురించి తెలుసు కోవడానికి, వారితో సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పడానికి మారిషస్ సందర్శించాడు. సంపాదకునిగా, జర్నలిస్టుగా తనదైన ముద్ర వేశాడు. విశ్వరచన, విశ్వ, యూనిలిట్ మొదలైన పత్రికలను నడిపాడు. యువ కవులను, రచయితలను ప్రోత్సహించాడు. దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికలో 'ది తెలుగు వరల్డ్' అనే శీర్షికతో తెలుగు సంస్కృతి సాహిత్యాలపై అనేక వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రతిక (దినపత్రిక) లో 'న్యాయం', 'చట్టం' గురించి సామాన్యులకు అర్థమయ్యేలా అందరికీ న్యాయం అనే శీర్షికతో పలు వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ప్రచురించే నాట్యకళ మాస పత్రికకు సహాయ సంపాదకత్వం వహించాడు. ఏ.పి.టైమ్స్ ఆంగ్ల పత్రికలో దాదాపు సంవత్సరం పైగా వివిధ సాహిత్య విషయాలు, సభలు, సమావేశాలు గురించి రిపోర్టింగ్ చేశాడు. 'సిటిజన్స్ ఈవినింగ్' అనే పత్రిక ద్వారా వారం వారం జ్యోతిష ఫలితాలు ఆంగ్లంలో ప్రచురించాడు.

# సాటిలేని మేటి.. విశ్వనాధ జగన్నాధ ఘనపాఠి



ఆయన కంఠస్వరం సుమధురమైంది. స్వచ్ఛమైన ఉచ్ఛారణ ఆయన కంఠంలో ఒదిగి పోయింది. వేదవాఙ్మయ ఔన్నత్యాన్ని సుస్వరంగా, లయబద్ధంగా విశ్వానికి వ్యక్తీకరించిన సనాతన సాంప్రదాయ ప్రతీక ఆయన. నిత్య ప్రాతః స్మరణం చేసుకోవాల్సిన మహానుభావుడు, మహా పురుషుడు."వేదం వింటే విధాత సమక్షంలో వినాలి, లేదంటే బ్రహ్మశ్రీ జగన్నాధ ఘనపాఠి నోటవినాలి" అంటూ శ్రీశ్రీశ్రీ దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాధిపతులయిన శ్రీ మదభినవ విద్యాతీర్ధస్వామి జగద్గురువులచే ప్రశంసింప బడిన కారణ జన్ములు. ఆయనే విద్యా వాచస్పతి, ఘనాలంకార, ఘనపాటి చక్రవర్తి, వేద సమ్రాట్, విశ్వనాధ జగన్నాధ ఘనపాఠి.ప్రముఖ వేద పండితులైన విశ్వనాధ జగన్నాధ ఘనపాఠి... బ్రహ్మశ్రీ సుబ్బావధానులు, శ్రీమతి సుబ్బమ్మ దంపతులకు విశాఖపట్నం జిల్లా, చోడవరం తాలూకా, చిన్ననందిపల్లి అగ్రహారంలో సౌమ్య పుష్య బహుళ విదియనాడు (జనవరి 27, 1910) జన్మించారు. రాజోలు సమీపంలోని నరేంద్ర పురంలో బ్రహ్మశ్రీ రాణి సుబ్బావధానులు దగ్గర కూడా కొంతకాలం శిష్యరికం చేసారు. ఆయన వేదం చెబుతుంటే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేదని పలువురి ప్రశంసలు అందుకున్నారు. పిన్నవయస్సులోనే ఆదిభట్ల నారాయణదాసు దగ్గర లయబద్ధంగా వేదస్వస్తి చెప్పి, ప్రశంసలు అందుకున్నారు. ఎక్కడైనా వేదసభలు జరుగుతుంటే అందరితో కలసి జగన్నాధ ఘనపాఠి వేదస్వస్తి చెప్పేవారు. అక్కడున్న వేద పండితులంతా కనీసం ఒక ఘనా పనసైనా చెప్పాలని పట్టుబట్టేవారు. భారత తొలి రాష్ట్రపతి డా.బాబూ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా 1961 జూలై 2న "విద్యా వాచస్పతి" పురస్కారం అందుకున్న ఘనపాఠి. అలా ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. ఆనాటి రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డా జాకీర్ హుస్సేన్, వి. వి. గిరి, డా. శంకర్ దయాళ్ శర్మ, నాటి ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, పి. వి. నరసింహారావు అలాగే డా. కె.ఎల్.రావు వంటి ప్రముఖుల చేత సత్కారాలు పొందారు. శృంగేరీ జగద్గురువులు శ్రీ మదభినవ విద్యా తీర్ధులవారు "ఘనాలంకార" బిరుదుతో సత్కరించగా, శ్రీ శ్రీ శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి చేతుల మీదుగా "ఘనపాఠి చక్రవర్తి" బిరుదుతో సన్మానం అందుకున్నారు. విజయ నగరం వేద పరిషత్ "వేద సమ్రాట్" బిరుదుతో సత్కారం చేయగా, సువర్ణ పతకంతో శృంగేరి శారదా పీఠాధిపతులు, సువర్ణ హారంతో కంచి కామకోటి పీఠాధిపతి సన్మానించారు. సువర్ణ గండ పెండేరంతో విశాఖ వేద శాస్త్ర పరిషత్ సత్కరించింది. రాజమహేంద్రవర పుర వాసులు 1964లో జగన్నాధ ఘనపాఠికి సువర్ణ ఘంటా కంకణ సన్మానం చేసారు. 1970లో పద్మ భూషణ్ ఉప్పులూరి గణపతి శాస్త్రి ఆధ్వర్యాన ఘనపాఠి షష్టిపూర్తి మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. 1975లో రాష్ట్ర ప్రభుత్వం నుండి "పండిత పురస్కారం" అందుకున్నారు. శ్రీ రామభక్త గానసభ ఆధ్వర్యాన బ్రహ్మశ్రీ విశ్వనాధ జగన్నాధ ఘనపాఠికి "కనకాభిషేకం" చేయగా, 1991 జనవరి 2న రాజమండ్రి పురపాలక సంఘం పౌర సన్మానం చేసి, గౌరవించింది. అదేరోజు ఘనపాఠికి "సహస్ర చంద్ర దర్శన మహోత్సవం" పురవాసులు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లో నిర్వహించిన ప్రపంచ తొలి తెలుగు మహాసభలు జగన్నాధ ఘనపాఠి "వేదస్వస్తి" తోనే శుభారంభ మయ్యాయి. ఇందిరాగాంధి ప్రధానిగా వుండగా, పెద జీయర్ స్వామి డిల్లీలో నిర్వహించిన అఖిల వేదశాఖా సమ్మేళనంలో ఘనపాఠి పాల్గొని, లయబద్ధమైన వేద స్వస్తితో అందరి ప్రశంసలు పొందారు. రాజమండ్రి వేదశాస్త్ర పరిషత్ తో పాటు, విజయవాడ, టి టి డి వేద శాస్త్ర పరిషత్ లు నిర్వహించే పరీక్షలకు "పరీక్షాధికారి"గా వ్యవహరించారు . కాశీలో శ్రీ రాజేశ్వర శాస్త్రి ద్రవిడ అధ్యక్షతన జరిగిన వేద సభలలో పాల్గొని, వేద వాఙ్మయంలో ఓలలాడించారు. ఇక 1958 ఫిబ్రవరిలో శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘన స్వస్తి ప్రారంభించి, 40 రోజుల పాటు నిర్వహించడమే కాక, పండితులందరికీ సువర్ణ కుండలాలతో సత్కారం చేయించిన ఘనత ఘనపాఠి వారిదే. బ్రహ్మశ్రీలు గుళ్ళపల్లి వెంకట నారాయణ ఘనపాఠి, చిట్టి సుబ్రహ్మణ్య ఘనపాఠి , శ్రీపాద శ్రీరామ నృసింహ ఘనపాఠి , ఈమని రామకృష్ణ ఘనపాఠి వంటి ఉద్దండులతో ఈ ఘన స్వస్తిలో జగన్నాధ ఘనపాఠి పాలుపంచు కున్నారు. శృంగేరీ జగద్గురువులు శ్రీ మదభినవ విద్యా తీర్ధుల వారితో కలసి "కాశ్మీర్ యాత్ర" సాగించారు. యావద్భారతదేశంలో పర్యటించి, వేద ప్రచారం గావించిన ఘనపాఠి వారికి ఎందఱో శిష్యులున్నారు. బ్రహ్మశ్రీలు గోలి కొండావధానులు, అయ్యల సోమయాజుల సుబ్బావధానులు, యడవల్లి రమణావధానులు వంటి వారంతా శిష్యగణంలో వారే. టిటిడి "వేద పారాయణ స్కీం పర్యవేక్షకుని"గా కొంతకాలం సేవలందించిన ఘనపాఠి 1994 ఆగస్టు27 శ్రావణ బహుళ షష్టి శనివారం తెల్లవారు ఝామున మహాభి నిష్క్రమణం (మరణం) చేసారు. 2010, జనవరి 2వ తేదిన ఘనాలంకార బ్రహ్మశ్రీ విశ్వనాధ జగన్నాథ ఘనపాఠి "శత జయంతి సభ" రాజమహేంద్రవరం టిటిడి కల్యాణ మంటపంలో నిర్వహించారు. ఆయన పేరిట వేద శాస్త్ర పరిషత్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, ప్రతియేటా కృష్టాష్టమికి వేదసభ నిర్వహించి, పండిత సత్కారం చేస్తున్నారు.

ధర్మఘంట

# రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ




శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

# కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే

దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ 77వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని దిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్యపథ్‌కు బయలుదేరారు. కర్తవ్య పథక్‌కు చేరుకున్న రాష్ట్రపతికి, విదేశీ అతిథులు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌కు ఉపరాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. వెంటనే సైనికులు గౌరవ సూచకంగా శతఘ్నులు పేల్చారు.

**శుభాంశుశుక్లాకు అశోకచక్ర పురస్కారం ప్రదానం చేసిన రాష్ట్రపతి**

అనంతరం రోదసీ యాత్ర చేసిన గ్రూప్ కెప్టెన్ శుభాంసు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అశోక్ చక్రను ప్రదానం చేశారు. తర్వాత జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో మొదట కళాకారులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ వాద్య పరికరాలతో వన్ ఇండియా స్ఫూర్తిని చాటారు. నాలుగు వీ×-17 హెలికాప్టర్లు సభికులపై పూల వర్షం కురిపించాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్‌కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్



ఆద్యంతం ఆకట్టుకుంది. అశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి.

ఒక పక్క టీ-90 అర్జున యుద్ధ ట్యాంకులు, టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకులు పరేడ్‌లో ప్రదర్శనకు రాగా అదే సమయం లో గగన తలంలో అపాచీ హెలికాప్టర్లు దూసుకెళ్లాయి. బీఎంపీ-3 ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనం, నాగ్ మిసైల్ వ్యవస్థను ప్రదర్శించారు. అన్ని రకాల ఉపరితలాలపైనా ప్రయాణించే వాహనాలు, మనుషులు లేకుండానే నియంత్రించే యుద్ధ వాహనాలను ప్రదర్శించారు. పైలెట్లు అవసరం లేకుండానే లక్ష్యాలను కచ్చితంగా మానవ రహిత విమానాలైన దివ్యాస్త్ర, శక్తిబాన్‌లు ఆకట్టుకున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ధనుష్, అమోఘ్ గన్ వ్యవస్థలు పరేడ్‌లో పాల్గొన్నాయి. 52 కాలిబర్ ఆర్టిలరీ గన్స్, దేశ రక్షణకే తలమానికమైన బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ, సూర్యాస్త్ర క్షిపణి వ్యవస్థలు ఆకట్టుకున్నాయి. శత్రులక్ష్యాలను ఛేధించడమే కాకుండా ప్రత్యర్థులు ప్రయోగించే ఆయుధాలను నిర్వీర్యం చేసే శక్తి ఉన్న ఆకాశ్ గగనతల రక్షణ వ్యవస్థ, అభ్ర ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించారు. ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాల కోసం అభివృద్ధి చేసిన మీడియా రేంజ్ మిసైల్ వ్యవస్థ కూడా పరేడ్‌లో పాల్గొంది. భారత సైన్యానికి చెందిన డ్రోన్ శక్తిని ఈగల్ ఆన్ ఆర్మ్ పేరుతో ప్రదర్శించారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాలను సమన్వయ పరిచిన ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ నమూనా ఆకట్టుకుంది.

**గణతంత్ర దినోత్సవం వేళ అమరవీరులకు ప్రధాని మోదీ నివాళి**


అంతకుముందు గణతంత్ర దినోత్సవం వేళ దేశం కోసం పోరాడిన అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. తొలుత దిల్లీలోని వార్ మెమోరియల్ వద్దకు వెళ్లిన ప్రధానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు స్వాగతం పలికారు. తర్వాత వార్ మెమోరియల్ వద్దకు చేరుకున్న ప్రధాని మోదీ పుష్పాంజలి సమర్పించారు. దేశం కోసం పోరాడిన వీరులకు, త్రివిధ దళాల అధిపతులతో కలిసి వందనం చేశారు. తర్వాత అక్కడి పుస్తకంలో తన సందేశం రాశారు.

**సైనికులతో పరేడ్**

6,050 మంది సైనికులతో పరేడ్
17 రాష్ట్రాలు, 13 కేంద్ర ప్రభుత్వ శకటాలను ప్రదర్శన
30 వేల మంది పోలీసులు, కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాట్లు
కర్తవ్య పథ్ దగ్గర 6 కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
దేశ రక్షణ సామర్థ్యాన్ని చాటిచెప్పే విధంగా జరిగే కవాతు
ఆయుధ ప్రదర్శన వైమానిక విన్యాసాలు
గతంలో ఎన్నడూ లేనివిధంగా పోలీసులు ఏఐ స్మార్ట్ కళ్లజోళ్లతో నిఘా ఏర్పాట్లు

# రష్యాలో కార్మికుల కొరత..

తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటున్న రష్యా, ఆ ఖాళీలను భర్తీ చేసేందుకు భారత్ వైపు చూస్తోంది. ఈ ఏడాది దాదాపు 40,000 మంది భారతీయ కార్మికులను నియమించుకోవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే సుమారు 70,000 నుంచి 80,000 మంది భారతీయులు గత ఏడాది చివరి నాటికి రష్యాలో పనిచేస్తున్నట్లు అంచనా. భారతదేశం నుంచి నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం ఉన్న కార్మికులను రష్యాకు పంపించే ప్రక్రియను సులభతరం చేసేందుకు గత డిసెంబర్‌లో ఇరు దేశాలు రెండు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాల ద్వారా కార్మికుల తరలింపు ప్రక్రియను క్రమబద్ధీకరించడంతో పాటు, గతంలో జరిగిన మోసాల వంటివి పునరావృతం కాకుండా వారికి



రక్షణ కల్పించనున్నారు. ఎఫ్.ఎక్షీఏ కథనం ప్రకారం, రష్యాలో దాదాపు 5 లక్షల మంది పాక్షిక నైపుణ్యం ఉన్న కార్మికులకు డిమాండ్ ఉంది. మొత్తం మీద 30 లక్షల మంది నిపుణుల కొరతను ఆ దేశం ఎదుర్కొంటోందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల వ్యాఖ్యానించారు. భారతదేశంలోని యువత, నైపుణ్యం గల శ్రామిక శక్తి ఈ లోటును తీర్చగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల, రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో వీధులు శుభ్రం చేసే పనిలో ఓ భారతీయ సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌తో సహా 17 మంది కార్మికులు ఉన్నట్లు రష్యన్ మీడియా 'ఫొంటాంకా' నివేదించడం గమనార్హం. మున్సిపల్, ఇతర సేవా రంగాల్లో కార్మికుల అవసరం పెరగడంతో రష్యా.. భారత్ వంటి మిత్రదేశాల నుంచి నియామకాలు చేపట్టేందుకు ఆసక్తి చూపుతోంది.

## అమెరికాలో సన్ ఫార్మా, సిప్లా మందుల రీకాల్... కారణం ఇదే!


దేశీయ ఫార్మా దిగ్గజాలైన సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్, సిప్లా అమెరికా మార్కెట్ నుంచి తమ ఉత్పత్తులను రీకాల్ చేస్తున్నాయి. తయారీలో తలెత్తిన లోపాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఖూఖీణాూ) తన తాజా నివేదికలో వెల్లడించింది. వివరాల్లోకి వెళితే, సన్ ఫార్మాకు చెందిన అమెరికా విభాగం.. చుండ్రు, చర్మ సంబంధిత సమస్యలకు వాడే ఫ్లూసినోలోన్ ఎసిటోనైడ్ టాపికల్ సొల్యూషన్ మందుకు చెందిన 26,000కు పైగా బాటిళ్లను వెనక్కి పిలిపిస్తోంది. ఈ మందులో కల్మషాలు, నాణ్యతా ప్రమాణాలు నిర్దేశిత స్థాయికి మించి ఉన్నట్లు యూఎస్ఎఫ్‌డీఏ గుర్తించింది. దీనిని క్లాస్ ××× రీకాల్‌గా వర్గీకరించింది. ఇలాంటి రీకాల్స్ వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన హాని ఉండదని రెగ్యులేటరీ సంస్థ పేర్కొంది. దీంతో పాటు, మొటిమల చికిత్సలో వాడే క్లిండామైసిన్ ఫాస్ఫేట్ యూఎస్‌పీ మందును కూడా ఇదే కారణంతో సన్ ఫార్మా రీకాల్



చేస్తోంది.

మరోవైపు, సిప్లా కంపెనీకి చెందిన అమెరికా విభాగం లాన్‌రియోటైడ్ ఇంజెక్షన్‌కు చెందిన 15,000కు పైగా ప్రీ-ఫిల్డ్ సిరంజీలను రీకాల్ చేస్తోంది. ఈ మందులో చిన్న చిన్న రేణువులు కనిపించడమే ఇందుకు కారణం. దీనిని క్లాస్ ×× రీకాల్‌గా వర్గీకరించారు. ఇలాంటి మందుల వాడకం వల్ల తాత్కాలిక లేదా సరిదిద్దగలిగే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అయితే తీవ్రమైన ప్రమాదం ఉండకపోవచ్చని యూఎస్ఎఫ్‌డీఏ తెలిపింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా మార్కెట్ అయిన అమెరికాలో కార్యకలాపాలు నిర్వహించే కంపెనీలకు నాణ్యతా ప్రమాణాలు పాటించడం అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో భారత కంపెనీలు తమ ఉత్పత్తులను రీకాల్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## భిన్నత్వంలో ఏకత్వం..



భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న వేళ, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తన ప్రత్యేకమైన తలపాగాతో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశంలోని ఏదో ఒక ప్రాంత సంస్కృతిని ప్రతిబింబించేలా తలపాగా ధరించడం మోదీకి అలవాటు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈసారి రాజస్థానీ శైలిని పోలిన తలపాగాలో కనిపించారు. ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించిన ప్రధాని మోదీ, ఎరుపు రంగు టై-డై వస్త్రంపై బంగారు జరీ వర్క్‌తో కూడిన తలపాగాను ధరించారు. సిల్క్ బ్రోకేడ్ వస్త్రంతో తయారు చేసిన ఈ తలపాగా రాజస్థానీ హస్తకళా నైపుణ్యాన్ని గుర్తుకు తెచ్చింది. దీనికి మ్యాచింగ్‌గా నీలం, తెలుపు రంగుల కుర్తా-పైజామా, లేత నీలం రంగు జాకెట్‌ను ధరించారు. ప్రధాని మోదీ 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి గణతంత్ర దినోత్సవాల్లో విభిన్నమైన తలపాగాలు ధరించడం ఒక సంప్రదాయంగా మారింది. ఇవి కేవలం ఫ్యాషన్ కోసం కాకుండా, భారతదేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తారు. గతేడాది 76వ గణతంత్ర దినోత్సవం నాడు రాజస్థాన్, గుజరాత్‌లలో ప్రసిద్ధి చెందిన ఎరుపు, పసుపు రంగుల బాంధేజ్ తలపాగాను ధరించారు. గతంలో ఉత్తరాఖండ్ టోపీ, బహుళవర్ణ బాంధనీ ప్రింట్లు వంటివి ధరించి వివిధ రాష్ట్రాల సంస్కృతులకు గౌరవమిచ్చారు. జాతీయ యుద్ధ స్మారకం వద్ద నివాళు లర్పించిన అనంతరం, ప్రధాని కర్తవ్య పథ్‌లో జరిగే పరేడ్‌ను వీక్షించడానికి చేరుకున్నారు. జాతీయ గీతం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "వందేమాతరం - 150 ఏళ్లు" అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలను నిర్వహిస్తున్నారు.

## భారత్ తో ట్రేడ్ డీల్ కు ఆ ముగ్గురూ అడ్డుపడ్డారు..



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. అధ్యక్షుడు ట్రంప్ తో పాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అధ్యక్షుడి సలహాదారు పీటర్ నవారోపై టెక్సాస్ సెనేటర్ టెడ్ క్రూజ్ సంచలన ఆరోపణలు చేశారు. భారత్ తో ట్రేడ్ డీల్ కు ఈ ముగ్గురూ అడ్డుపడ్డారని క్రూజ్ విమర్శించారు. టారిఫ్ లు వద్దన్నందుకు ట్రంప్ తనపై అరిచాడని, ఓ అసభ్యకరమైన పదం ఉపయోగించాడని చెప్పారు. ఈ మేరకు గతేడాది జరిగిన డోనార్ మీటింగ్ లో ప్రైవేటు దాతలతో మాట్లాడుతూ క్రూజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన దాదాపు పది నిమిషాల ఈ ఆడియో రికార్డ్ ను ఆక్సియోస్ సంస్థ వెలుగులోకి తెచ్చింది.

**టెడ్ క్రూజ్ ఇంకా ఏంచెప్పారంటే..**

ట్రంప్ సొంతపార్టీ నేత టెడ్ క్రూజ్ దాతలతో మాట్లాడుతూ.. భారత్ తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని తాను శ్వేతసౌధంతో నిరంతరం పోరాటం చేస్తున్నానని చెప్పారు. అయితే ఈ ఒప్పందానికి పరిపాలన విభాగంలో ఎవరు అడ్డుపడుతున్నారని ఓ దాత ప్రశ్నించారు. దీనికి క్రూజ్ జవాబిస్తూ.. పీటర్ నవారో, జేడీ వాన్స్, కొన్ని సందర్భాల్లో స్వయంగా డొనాల్డ్ ట్రంపే ఈ ప్రక్రియను నిలిపి వేస్తున్నారని చెప్పారు. గతేడాది ఏప్రిల్ లో ఓ అర్ధరాత్రి పూట తాను ట్రంప్ కు ఫోన్ చేశానని, టారిఫ్ లు విధించే ఆలోచన మానుకోవాలని సూచించానని క్రూజ్ చెప్పారు. సుంకాల వల్ల ఆర్థిక వ్యవస్థపై చెడు ప్రభావం పడుతుందని, ఇప్పటికే మార్కెట్లో పలు వస్తుసేవల ధరలు 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగాయని చెప్పానన్నారు. ఈ ప్రభావంతో రాబోయే రోజుల్లో సెనేట్ పై, హౌస్ పై పట్టుకోల్పోతారని హెచ్చరించినట్లు తెలిపారు. అయితే, ట్రంప్ అప్పుడు తనపై అరిచారని క్రూజ్ వివరించారు. ఈ విషయంపై తన సిబ్బందితో జోక్ చేశానని, ట్రంప్ ఉపయోగించిన ఓ అసభ్య పదం మీలో ఎవరైనా ఉపయోగించి ఉంటే అప్పటికప్పుడు మిమ్మల్ని తొలగించేవాడినని చెప్పానన్నారు.

## తగ్గనున్న కార్ల ధరలు!



విజయవంతమైన భారత్... ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అన్నారు. భారత్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, భారత్‌తో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఖరారు కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆమె, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రేపు ప్రధాని మోదీతో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత్, 27 దేశాల యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకూ తల్లిలాంటిది" (ఎశ్రీష్ట్రవతీ శీట ఖశ్రీశ్రీ ఎమ్మశ్రీం) అని, "చరిత్రాత్మక ఒప్పందం" అని ఉర్సులా గతంలో అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దాదాపు 200 కోట్ల జనాభాతో కూడిన అతిపెద్ద మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్... భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుపక్షాల మధ్య వస్తు వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ వాణిజ్య ఒప్పందం కోసం 2007లో చర్చలు ప్రారంభమైనా, 2013లో నిలిచిపోయాయి. 2022లో ఈ చర్చలను తిరిగి ప్రారంభించారు. ఈ ఒప్పందంలో భాగంగా యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను భారీగా తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110శాతం వరకు ఉన్న పన్నును తొలుత 40 శాతానికి, ఆ తర్వాత దశలవారీగా 10 శాతానికి తగ్గించనున్నట్లు సమాచారం. ఇది వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్ల కంపెనీలకు భారత మార్కెట్‌లో ప్రవేశాన్ని మరింత సులభతరం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో యూరప్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# కదులుతున్న సింగరేణి డొంక



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు ఒక పెద్ద కుదుపుకు కారణమైంది. తెలంగాణ రాజకీయాల్లో సింగరేణి కాలరీస్ చుట్టూ ముసురుకున్న అవినీతి ఆరోపణలు పెను దుమారం రేపుతున్నాయి. సింగరేణిలో జరుగుతున్న టెండర్ల ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఈ మొత్తం వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రధారి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కుంభకోణంలో ప్రధానంగా 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధనను హరీశ్ రావు ఎండగట్టారు. గతంలో లేని విధంగా, కేవలం తమకు కావలసిన కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టేందుకే ఈ నిబంధనను తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. జనవరి 2025లో భూపాలపల్లి పనుల కోసం జారీ చేసిన టెండర్లలో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేదని, అప్పుడు అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకే టెండర్లు ఖరారయ్యాయని ఆయన గుర్తు చేశారు. మూడు నెలల వ్యవధిలోనే, అంటే మే 2025లో నిబంధనలను మార్చి కొత్త టెండర్లు జారీ చేయడంలోని అంతరార్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' లబ్ధి పొందిందని హరీశ్ రావు స్పష్టం చేశారు.నైనీ బ్లాక్ టెండర్లను ప్రభుత్వం రద్దు చేయడమే అక్కడ అక్రమాలు జరిగాయనడానికి నిలువెత్తు నిదర్శనమని హరీశ్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులైన వారికే కాంట్రాక్టులు దక్కేలా నిబంధనలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన మూడు ప్రధాన అంశాలను ఆయన లేవనెత్తారు. ఈ కుంభకోణానికి బాధ్యులు ఎవరు?, దీని వల్ల సింగరేణికి, ప్రభుత్వానికి జరిగిన నష్టం ఎంత?, ఈ వ్యవహారంలో వ్యక్తిగతంగా లబ్ధి పొందిన వారెవరు? లాంటి అంశాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ నిర్వహణ బాధ్యతలను ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు, చివరకు విచారణ డిమాండ్ల దాకా వెళ్లాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఈ అంశంపై మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఒడిశాలో సింగరేణికి కేటాయించిన నైని బొగ్గు గని తవ్వకాల కోసం పిలిచిన టెండర్లలో నిబంధనలను ఒకరికి అనుకూలంగా మార్చారనేది ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఒక ప్రముఖ మీడియా సంస్థ అధిపతి అల్లుడికి చెందిన సంస్థకు ఈ కాంట్రాక్ట్ దక్కేలా చేస్తున్నారని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. 'సైట్ విజిట్' నిబంధనను సాకుగా చూపి అర్హత ఉన్న సంస్థలను తప్పించారని విపక్షాలు ఆరోపించాయిఈ ఆరోపణలు వెల్లువెత్తిన వెంటనే అప్రమత్తమైన భట్టి విక్రమార్క, ప్రభుత్వంపై ఎటువంటి మచ్చ పడకూడదనే ఉద్దేశంతో ఆ టెండర్లను రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తాజాగా మీడియా ముందుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీఆర్ఎస్ విమర్శలపై ధీటుగా స్పందించారు. కేవలం తాజా టెండర్లే కాకుండా, 2014 నుంచి సింగరేణిలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులన్నింటిపై విచారణ జరిపించేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. "దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాయాల్సిన అవసరం లేదు. మాకు లేఖ రాస్తే చాలు, గత పదేళ్లలో జరిగిన ప్రతి వ్యవహారంపై సమగ్ర విచారణ చేయిస్తాం" అని భట్టి సవాల్ విసిరారు.ఈ వివాదంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు సృజన్ రెడ్డి. ఆయనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం ఉందని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను భట్టి తీవ్రంగా ఖండించారు. సృజన్ రెడ్డికి, రేవంత్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, అసలు వాస్తవాలను బయటపెట్టారు. సృజన్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అల్లుడని భట్టి వెల్లడించారు. ఆయన ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారని, సొంత పార్టీ నేత అల్లుడిపైనే బీఆర్ఎస్ బురద జల్లడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.టెండర్లలో అక్రమాలకు తావిచ్చేలా ఉన్న 'సైట్ విజిట్' నిబంధనపై భట్టి క్లారిటీ ఇచ్చారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని భట్టి పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాం నుంచే ఈ నిబంధన అమల్లో ఉందని, గతంలో జరిగిన కేటాయింపుల్లోనూ ఇదే పద్ధతి అనుసరించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.సింగరేణి బొగ్గు గనుల వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక టెండర్ రద్దుతో ముగిసిపోయేలా కనిపించడం లేదు. 2014 నుంచి జరిగిన కేటాయింపులపై విచారణకు ప్రభుత్వం సిద్ధమనడం ద్వారా బంతిని ఇప్పుడు బీఆర్ఎస్ కోర్టులోకి నెట్టింది. ఒకవేళ విచారణ జరిగితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలలోని లోపాలు కూడా బయటపడే అవకాశం ఉంది. మొత్తానికి, సింగరేణి బొగ్గు గనుల సెగ తెలంగాణ రాజకీయాలను మరింత వేడెక్కించబోతోంది.కేవలం టెండర్ల అక్రమాలే కాకుండా, సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం మోసానికి పాల్పడిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సింగరేణికి సుమారు రూ. 6,900 కోట్ల లాభాలు వచ్చినప్పటికీ, ఆ లెక్కలను ప్రభుత్వం దాచిపెట్టిందని ఆరోపించారు. లాభాలను తక్కువ చేసి చూపడం ద్వారా కార్మికులకు దక్కాల్సిన బోనస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించిందని ఆయన విమర్శించారు.సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం, ఇంత పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నా ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ఒకరికొకరు సహకరించుకుంటూ సింగరేణిని ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వెంటనే స్పందించాలని, అప్పుడే నిజానిజాలు బయటకు వస్తాయని డిమాండ్ చేశారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసలు విషయాలను పక్కన పెట్టి, సంబంధం లేని పత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' పేరుతో జారీ చేసిన అన్ని టెండర్లను రద్దు చేయాలని, తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఆయన పట్టుబట్టారు. ఈ ఆరోపణలతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

# ఇక తగ్గనున్న రిజిస్ట్రేషన్ కష్టాలు



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం వాహన రిజిస్ట్రేషన్ విధానంలో కొత్త పద్ధతి అమలులోకి తెచ్చింది. ఇటు వాహనదారులకు, అటు రవాణా అధికారులకు ఇద్దరికీ మేలు జరిగేలా నూతన విధానం నుంచి అమలులోకి వచ్చింది. వాహనం కొన్న చోటే రిజిస్ట్రేషన్ చేసే విధానం ప్రవేశపెట్టింది. మాదాపూర్ రవాణా కార్యాలయంలో నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. దీంతో రాష్ట్రమంతా అమలులోకి తెచ్చింది. కొత్త వాహనాలు కొనుగోలు చేస్తే ఇకపై ఆర్టీవో కార్యాలయాల్లో క్యూలు, చక్కరలు అవసరం లేదు. డీలర్లు ఫొటోలు, డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో సమర్పించి నంబర్ కేటాయిస్తారు.డీలర్లు ఇన్‌వాయిస్, బీమా, చిరునామా ధ్రువీకరణ, వాహన చిత్రాలు అప్‌లోడ్ చేస్తారు. అధికారులు డిజిటల్ పరిశీలన తర్వాత ఆమోదం ఇస్తారు. ఆర్సీ కార్డు చిరునామాకు పోస్ట్ అవుతుంది. అవసరమైతే షోరూమ్‌లో తనిఖీ జరుగుతుంది. అయితే కొత్త విధానం ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు మాత్రమే. వాణిజ్య వాహనాలు ఆర్టీవోలోనే చేసుకోవాలి.ఆర్టీవోలో స్లాట్ బుకింగ్, వేచి ఉండటం ముగిసిపోతుంది. కొనుగోలు రోజు సాయంత్రానికి రిజిస్ట్రేషన్ పూర్తి. పట్టణ ప్రజలకు మార్గదర్శకం. డిజిటల్ పారదర్శకత పెరుగుతుంది, అక్రమాలు, బ్రోకర్ వ్యవస్థ తగ్గుతుంది. ఈ వ్యవస్థ వాహన డీలర్లను బలోపేతం చేస్తుంది. వినియోగదారుల అనుభవం మెరుగవుతుంది. రాష్ట్రవ్యాప్త అమలుతో ట్రాఫిక్, కార్యాచరణ సమస్యలు తగ్గుతాయి. తెలంగాణ సంయుక్త రవాణా కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన నూతన విధానాన్ని ప్రారంభించారు. ఈ విధానం వల్ల వినియోగదారులకు సమయం ఆదా అవుతుంది. రిజిస్ట్రేషన్ కోసం రవాణా కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. వాహనం అమ్మిన డీలర్ శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేస్తారు. రవాణా శాఖ అధికారులు ఆన్లైన్లో పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారు. ఉదయం వాహనం కొనుగోలు చేస్తే.. సాయంత్రానికి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఒకవేళ ఆ వాహనాన్ని సాయంత్రం కొనుగోలు చేస్తే.. రిజిస్ట్రేషన్ మాత్రం మరుసటి రోజు పూర్తవుతుంది. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ కోసం ఇన్ వాయిస్, ఫారం 21, ఫారం 22, ఇన్సూరెన్స్, అడ్రస్ ప్రూఫ్, వెహికల్ ఫోటోలను డీలర్ ఆన్లైన్లో అప్లోడ్ చేస్తాడు. రవాణా శాఖ అధికారి ఆ దరఖాస్తు మొత్తాన్ని పరిశీలించి.. రిజిస్ట్రేషన్ నెంబర్ కేటాయిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి అయిన తర్వాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ స్పీడ్ పోస్ట్ ద్వారా వాహనాన్ని కొనుగోలు చేసిన వ్యక్తికి వెళుతుంది. శాశ్వత రిజిస్ట్రేషన్లకు సంబంధించి అవసరమైతే వాహనాలను తనిఖీ చేస్తామని.. డీలర్ల షోరూంలోకి వెళ్లి వాహనాలను పరిశీలిస్తామని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ విధానం కేవలం బైక్, కార్లకు మాత్రమే వర్తిస్తుంది. కమర్షియల్ వెహికల్స్ రిజిస్ట్రేషన్ యధావిధిగా ఆర్టీవో కార్యాలయాలలోనే జరుగుతూ ఉంటుంది.

## మళ్లీ విధుల్లోకి...

**మహబూబ్ నగర్**

తెలంగాణ ఉద్యాన శాఖలో గత ఐదేళ్లుగా అన్యాయానికి గురైన 175 మంది ఉద్యాన విస్తరణాధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై హర్షం వ్యక్తమవుతోంది. 2020లో కరోనా సాకుతో గత ప్రభుత్వం వీరిని తొలగించగా.. అప్పటి నుండి వీరు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను తిరిగి నియమించడం పట్ల అధికారుల సంఘం నాయకులు విశ్వనాథ రెడ్డి, సంధ్యా జోషి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యానవన శాఖలో గత ఐదేళ్లుగా అన్యాయానికి గురైన 175 మంది ఉద్యాన విస్తరణాధికారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వం 2020 మే నెలలో కరోనా సాకుతో బడ్జెట్ భారం పేరు చెప్పి వీరిని విధుల నుంచి తొలగించింది. అప్పటి నుండి వీరు ఆర్థిక ఇబ్బందులతో పోరాడుతూ.. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పాలకుల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదు. అయితే, తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ వీరిని తిరిగి నియమిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఆ కుటుంబాల్లో వెలుగులు నిండాయి.తమకు ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకున్నందుకు ఉద్యాన విస్తరణాధికారుల సంఘం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కలిసిన సంఘం నాయకులు విశ్వనాథ రెడ్డి, సెక్రటరీ సంధ్యా జోషి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. 175 కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ అధికారులు ఇకపై క్షేత్రస్థాయిలో రైతులకు. ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధిగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యాన శాఖ అమలు చేసే ప్రతి పథకాన్ని రైతుల చెంతకు చేర్చడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల నిర్ణయం ఇతర ఒప్పంద ఉద్యోగుల్లో కూడా ఆశలు చిగురింపజేసింది.

## గ్లోబల్ స్కిల్‌హబ్‌గా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

నెలకొంది. అనంతరం సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అమర జవాన్లకు గవర్నర్, సైనికాధికారులు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల దృష్ట్యా పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన గవర్నర్, ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉందన్న ఆయన, రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా విభజించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు తెలంగాణ సర్కారు కృషి చేస్తుందన్నారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చామని, ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు 62 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని వివరించారు. భూ వివాదాలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం తెచ్చినట్లుగా గవర్నర్ వివరించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. సన్నవడ్లపై క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్‌ను చెల్లిస్తున్నామన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. గతేడాది నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కిందని పేర్కొన్నారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న గవర్నర్, మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించామన్నారు.

**విద్య, వైద్యం ప్రాధాన్యతలుగా :** ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నారని చెప్పారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. 27 ఎకరాల్లో రూ.2 వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్న ఆయన, విద్య, వైద్యాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతలుగా తీసుకుందని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. విద్యార్థులకు సమాన అవకాశాల కోసమే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. మహిళలు ఇప్పటికే రూ.200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గవర్నర్ తెలిపారు. మహిళలను పెట్రోల్‌బంక్‌లు, ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశామన్నారు. బ్యాంక్ రుణాల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు కార్యాచరణ చేపట్టామని వెల్లడించారు.

"మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ సాగుతోంది. ప్రజాప్రభుత్వం ఇటీవలే రైజింగ్ తెలంగాణ డాక్యుమెంట్ ఆవిష్కరించింది. రైజింగ్ తెలంగాణ-2047లో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉంది. మూడు కీలక రంగాలకు ప్రత్యేకమైన 3 జోన్లను ఏర్పాటు చేస్తోంది"- జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్

**హ్యామ్ విధానంలో రోడ్ల అభివృద్ధి**

7,450 కి.మీ పంచాయతీ రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేయనుందని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. తొలిదశలో రోడ్ల కోసం రూ. కోసం రూ.11,399 కోట్లు కేటాయించామన్నారు. హ్యామ్ విధానంలో 12 వేల కి.మీ. రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లుగా వెల్లడించారు. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లుగా వివరించారు. హిల్ట్ పాలసీ ద్వారా కాలుష్య పరిశ్రమలను సిటీ వెలుపలకు తరలించనున్నట్లుగా తెలిపారు. చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. 27 ఎకరాల్లో రూ.2 వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నట్లుగా గవర్నర్ వివరించారు.

## హైదరాబాద్‌లో చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

-మొదటిపేజీ తరువాయి

కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. దాంతో ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయం కావడంతో బాలిక అక్కడకక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చైనా మాంజా సాధారణ నూలు దారం కాదు. ఇది నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. దానిపై గాజు ముక్కల పొడిని పూస్తారు. ఈ దారం పక్షుల రెక్కలను, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా ఉంటుంది. ఇది తెగిపోయి ఎక్కడైనా చిక్కుకుంటే ప్రాణాంతకంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై భారీ గుడ్‌న్యూస్



-మొదటిపేజీ తరువాయి

మంజూరు చేయనున్నారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మరో కీలక అప్డేట్ ఇచ్చారు.

**వారికి ఉచితంగా స్థలం, ఇళ్లు**

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరో శుభవార్త అందించారు. త్వరలోనే పట్టణాల్లో ఉండే పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వమే ఇంటి స్థలం కేటాయించి నిర్మాణానికి నిధులు అందిస్తుందని తెలిపారు. త్వరలోనే ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. జనవరి 26న మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రైతులకు సబ్సిడీ కింద ఆయన యంత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే మూడు నెలల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. మిగతా ఇళ్ల నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతుందని, వాటిని కూడా వీలైనంత త్వరగా ప్రారంభిస్తామన్నారు.

**72 గజాల స్థలం కేటాయింపు**

పట్టణ ప్రాంతాల్లోని పేదలకు త్వరలో ఉచితంగా 72 గజాల స్థలం కేటాయిస్తామన్నారు. ఆ స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి తెలిపారు. పట్టణాల్లో ఇళ్లు కట్టుకోవడానికి చాలామందికి సొంత స్థలాలు లేవు. వారికి ప్రభుత్వం 72 గజాల స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వనుంది. ఇప్పటికే అధికారులు ఇందుకోసం ప్రభుత్వ స్థలాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

**వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ**

రైతులకు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ అందిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతులకు ఉపయోగపడే యంత్రాలు, పరికరాలపై రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. దీని వల్ల రైతులపై భారం తగ్గుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే రైతులకు ఈ పథకం అమలవుతోందన్నారు. రైతులు దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. అటు ఇటీవల సన్నబియ్యం పండించిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందించినట్లు స్పష్టం చేశారు. ఇక రైతు భరోసా పథకం నిధులు త్వరలోనే విడుదల చేస్తామని పేర్కొన్నారు

# సూర్యాపేటలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తాం

**: రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి,వేణారెడ్డి**

**ధర్మ ఘంట జనవరి 26,సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు స్వంత ప్రెస్‌క్లబ్ భవనం లేకపోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, వాటికి శాశ్వత పరిష్కారంగా పక్కా భవన నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత మున్సిపాలిటీ భవనంలో సూర్యాపేట ప్రెస్‌క్లబ్ కార్యాలయాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రావు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి మాట్లాడుతూసమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేసేది జర్నలిస్టులేనని కొనియాడారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో మీడియా పాత్ర అమూల్యమన్నారు. గతంలో రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి జర్నలిస్టుల సమస్యలను గమనించి వారికి గృహనిర్మాణం కోసం ఇంటి స్థలాలు కేటాయించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ స్ఫూర్తితోనే నేడు ప్రెస్‌క్లబ్ భవన



నిర్మాణానికి కూడా అందరి సహకారంతో ముందడుగు వేస్తామన్నారు. జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగితే ప్రెస్‌క్లబ్ నిర్మాణం మరింత వేగంగా సాధ్యమవుతుందని చెప్పారు. వార్తల రచనలో మంచి విషయాలను మంచిగా, చెడును చెడుగా చూపించడం తప్పుకాదని, అయితే సమాజాన్ని నిర్మించే సానుకూల అంశాలను కూడా ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి పది సంవత్సరాల క్రితమే స్థలం కేటాయించామన్నారు. అవసరమైన స్థలం, అనుమతులు, వనరుల సమీకరణలో తమవంతు సహకారం నిరంతరం ఉంటుందని తెలిపారు.



మున్సిపాలిటీ ఎన్నికల ముందు పాత్రికేయులతో మేధోమథనం ఏర్పాటుచేస్తామని మా మానిఫెస్టో ను ప్రజలముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, చకిలం రాజేశ్వరరావు, అంజద్ అలీ, కెక్కిరేని శ్రీనివాస్, పూర్వ విద్యార్థుల మిత్ర మండలి అధ్యక్షులు నల్లగుంట్ల అయోధ్య, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు సుంకరబోయిన వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కందుకూరి యాదగిరి, సీనియర్ జర్నలిస్టులు బంటు కృష్ణ, అయితగాని రాంబాబు, మొయినుద్దీన్, భూపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో భారత రాజ్యాంగానికి ముప్పు

**ధర్మఘంట, జనవరి 26, నల్లగొండ :**

77వ గణతంత్ర వేడుకల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్ టిటిడి కళ్యాణ మండపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నల్గొండ డిసిసి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత హాజరై జాతీయ జెండాను ఎగరవేసి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు తమను తాము పాలించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థని బలోపేతం చేయడానికి డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించారని ఆయన కొనియాడారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశంలోని పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆదివాసులకు దళిత మైనారిటీల అభివృద్ధికి చట్టాలు చేసి వారిని బలోపేతానికి కృషి చేశారని ఆయన కొనియాడారు. నేడు కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కార్ పేదల సొమ్మును అంబానీ అథానిలకు దోచి పెడుతుందని అన్నారు. నెహ్రూ ఇందిరా మన్మోహన్ సింగ్ ప్రధానుల కాలంలో చేసిన అనేక పథకాల రద్దు వెనుక బీజేపీ కుట్ర దాగి ఉందని అన్నారు. 25 కోట్ల మంది కి ఉపయోగపడే "ఎంజి నరేగా" పథకానికి బీజేపీ తూట్లు పొడిచిందని ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీలకు సంక్రమించిన రాజ్యాంగపరమైన హక్కులను హరించి, భారత రాజ్యాంగానికి పెనుముప్పు వాటిల్లే విధానాలను అవలంబిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2029లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం తథ్యం అని, 2029లో రాష్ట్రంలో మరోమారు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసి సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, బీసీ సంక్షేమ సంఘం దుడుకు లక్ష్మీనారాయణ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, సీనియర్ జిల్లా నాయకులు ఎండి ముంతాజ్ అలీ, కర్నాటి యాదగిరి, గౌతమ్, శివ, నాగార్జున గౌడ్, రవీందర్ రెడ్డి, వేముల గోపీనాథ్, బోడ అరుణ్, లొడంగి మహేష్, శరత్, వినీత్, పగిళ్ల శివ, కౌశిక్, జశ్వంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# దాతలచే విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం



**40 వేల వాటర్ ప్లాంట్ బహుకరణ**


**దాతలకు అభినందనలు తెలిపిన ఎంపీపిఎస్ రెడ్లకుంట ప్రధానోపాధ్యాయులు తీగల నరేష్**

**కోదాడ రూరల్ జనవరి26, ధర్మఘంట:**

కోదాడ మండలం రెడ్ల కుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు చిత్తలూరి కోటేశ్వరరావు,పిచ్చయ్య పాల్గొని వారి తండ్రి పేరు మీదుగా రెడ్ల కుంట గ్రామ మాజీ సర్పంచ్ చిత్తలూరి వెంకయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు 40 వేల రూపాయలు విలువైన వాటర్ ప్లాంట్ బహుకరణ చేయడం జరిగింది. ఇది విద్యార్థినీ, విద్యార్థుల త్రాగునీటికి ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామ పెద్దలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అందుకు సంబంధించిన చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల నరేష్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లెల ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి ,గ్రామ పెద్దలు గంగవరపు లక్ష్మణరావు, కునుకుంట్ల రవి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్,రవిచందర్, అరె.బాబు,రవీందర్ రెడ్డి, షేక్ జబ్బార్, బుల్లయ్య, వార్డ్ మెంబర్స్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



ఫోటో: కరపత్రావిష్కరణ చేస్తున్న అధ్యక్షులు

**సోషల్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షులు దర్శనం నరసింహ**

**ధర్మ ఘంట జనవరి 26,నల్గొండ:**

భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పీపుల్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షులు దర్శనం నరసింహ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీపుల్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి సమాజంతో కలిసి జీవిస్తూ ప్రభావం చూపే పత్రం రాజ్యాంగ పీఠిక స్ఫూర్తి అమలులోకి వచ్చినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, సమానత్వం సాధ్యమవుతాయని అన్నారు. రాజ్యాంగ పీఠిక స్ఫూర్తిని అమలు చేయాలని కులహింసలు,పరువు హత్యలకు ప్రత్యేక చట్టం తేవాలని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రిపబ్లిక్ డే సందర్భంగా పీపుల్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ దేశ ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన మూల సూత్రాలను మరొక్కసారి గుర్తు చేస్తోందన్నారు. సామాజిక,ఆర్థిక,రాజకీయ స్వేచ్ఛ, సమానత్వం,సోదరభావం అనే విలువల ఆధారంగా భారతదేశాన్ని సార్వభౌమాధికార, సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించాలని పీఠిక స్పష్టం చేస్తుందని కానీ నేటి పరిస్థితుల్లో రాజ్యాంగ పీఠిక స్ఫూర్తికి విరుద్ధంగా కులపరమైన దాడులు,పరువు హత్యలు, అంతర కుల ప్రేమపై హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయన్నారు. సామాజిక న్యాయం కోరుకునే ప్రతి పౌరుడు, విద్యావంతులు,న్యాయవాదులు, విద్యార్థులు,సామాజిక కార్యకర్తలు, సామాజిక న్యాయం పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పీపుల్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ తో కలిసి ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ సట్టు నగేష్,జాయింట్ సెక్రటరీ సంకటి యాదగిరి,సభ్యులు ఎర్ర శివకుమార్, మైనం జీవన్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు కట్టెల శివకుమార్, జగన్,మాగే, దున్న.అంగ స్వామి,అంగయ్య గోంతో,యాగగిరి తదితరులు ఉన్నారు.

# స్వర్ణ నంది పురస్కారం అందుకున్న పిల్లి సంజయ్ ఆనంద్



**గచ్చిబౌలి: జనవరి 26 ( ధర్మ ఘంట)**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళా నిలయం స్వచ్ఛంద సేవ సొసైటీ వారి ద్వారా స్వర్ణ నంది పురస్కారాన్ని గచ్చిబౌలి కి చెందిన పిల్లి సంజయ్ ఆనంద్ అందుకున్నారు. సరస్వతి ఉపాసకులు శ్రీ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోగా,సినీ నటులు గుండు సుదర్శన్ శాలువతో సన్మానించారు. పిల్లి ఆనందరావు, జయశ్రీ దంపతుల కుమారుడైన సంజయ్ ఆనంద్ ఎం బి ఎ విద్యని అభ్యసించి, హైదరాబాద్ లో వ్యాపార వేత్తగా స్థిరపడి గోగ్రీన్ సొసైటీ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేపడుతుంటారు. ముఖ్యంగా గో సంరక్షణ కార్యకర్తగా గోవుల పోషణ కోసం ప్రతి సంవత్సరం అనేక రకాలుగా తన సంపాదనలో కొంత భాగాన్ని గోవుల కోసం కేటాయిస్తారు. గో రక్షణ తో పాటుగా నిరుపేద, అనాథ పిల్లల విద్య కోసం పుస్తకాల పంపిణి మరియు ఆరోగ్య రక్షణ కోసం మందుల ను అందజేస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డు నా భాధ్యత నీ మరింత పెంచిందని రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని అన్నారు. ఈ సేవ చేయడానికి కారణం అయినా తల్లి దండ్రులకు ఎప్పటికి రుణపడి ఉంటానని తెలిపారు. తన తండ్రి పెంపకం లో సేవ దృక్పదాన్ని అలవర్చు కొన్నానని గుర్తు చేశారు. ప్రస్తుతం గో గ్రీన్ సొసైటీ కి సంజయ్ ఆనంద్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాహ్మశ్రీ జోషి మధుసూదన శర్మ, సామాజిక వేత్త చందు ఆంజనేయులు,సొసైటీ సభ్యులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు మరోసారి ఉత్తమ సేవా అవార్డు

**ధర్మ ఘంట,జనవరి 26,కోదాడ:-**



కోదాడ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణకు మరోసారి ప్రతిష్టాత్మక ఉత్తమ సేవా అవార్డు వరించింది. సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థత, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, ఎన్నికల నిర్వహణ, భూ పరిపాలన, రెవెన్యూ వ్యవహారాల్లో నిష్పక్షపాత వైఖరితో పనిచేసినందుకు గాను సూర్యనారాయణ సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించింది. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఇదే కాకుండా గతంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూడా ఉత్తమ సేవా అవార్డును అందుకున్న సూర్యనారాయణకు ఇది రెండోసారి రావడం విశేషం. వరుసగా అవార్డులు అందుకోవడం ఆయన కర్తవ్యనిష్ఠకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సూర్యనారాయణను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజాసేవలో ముందుండాలని పలువురు ఆకాంక్షించారు.


# నిరుపేదలకు బాసటగా నిలిచిన తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు

**ధర్మ ఘంట జనవరి 26 మర్రిగూడ :**

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తన స్నేహితులతో సహకారంతో పలువురి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచారు. మండల వ్యాప్తంగా 20 కుటుంబాల అత్యవసర పరిస్థితిని తెలుసుకొని రూ. 2. 80వేల ఆర్థిక సాయం అందించారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల చదువుల కోసం,ఆసరా లేని నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు,ఆరోగ్య బాధితులకు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ..వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ నగదును అందజేశారు. ఒకపక్క ప్రభుత్వ బాధ్యతలను నిర్వర్తిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ఆర్థిక సాయం చేస్తున్నారు. ప్రభుత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ,మరోవైపు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేదలు, నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తూ ఆయన మానవత్వానికి చిరునామాగా నిలుస్తున్నారు. ప్రజల సమస్యలను నేరుగా



వింటూ,సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపడం మాత్రమే కాకుండా,అవసరమైతే తన వంతు సాయాన్ని కూడా అందించడం ఆయన ప్రత్యేకత. ఇది నా బాధ్యత కాదు అనే భావనకు తావు ఇవ్వకుండా ఇది నా మానవత్వం అన్న దృక్పథంతో ముందుకు సాగడం ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. కడు కష్టాలను ఈ స్థాయికి వచ్చానని వీరికి సేవ చేయడం నాకు సంతృప్తినిస్తోందని తహశీల్దార్ వెల్లడించారు. ప్రజాసేవ అంటే పథకాలు అమలు చేయడమే



కాదు,ప్రజల గుండెల్లో నమ్మకాన్ని నింపడమని మర్రిగూడ తహసీల్దార్ తన పనితీరుతో చాటిచెబుతున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పలువురు నాయకులు తహశీల్దార్ ను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఆర్థిక సాయం అందుకున్న నిరుపేద కుటుంబాలు తహశీల్దార్ శ్రీనివాసు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు బాసటగా నిలిచిన తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు

**ధర్మ ఘంట జనవరి 26 మర్రిగూడ :**
నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తన స్నేహితులతో కలసి పలువురి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచారు.మండల వ్యాప్తంగా 20 కుటుంబాల అత్యవసర పరిస్థితిని తెలుసుకొని రూ.2.80వేల ఆర్థిక సాయం అందించారు.తల్లిదండ్రులు లేని చిన్నారుల చదువుల కోసం,ఆసరా లేని నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు,ఆరోగ్య బాధితులకు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ..వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ నగదును అందజేశారు. ఒకపక్క ప్రభుత్వ బాధ్యతలను నిర్వర్తిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ఆర్థిక సాయం చేస్తున్నారు.ప్రభుత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ,మరోవైపు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేదలు, నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తూ ఆయన మానవత్వానికి చిరునామాగా నిలుస్తున్నారు.ప్రజల సమస్యలను నేరుగా వింటూ,సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపడం మాత్రమే కాకుండా,అవసరమైతే తన



వంతు సాయాన్ని కూడా అందించడం ఆయన ప్రత్యేకత.ఇది నా బాధ్యత కాదు అనే భావనకు తావు ఇవ్వకుండా ఇది నా మానవత్వం అన్న దృక్పథంతో ముందుకు సాగడం ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. కడు కష్టాలను ఈ స్థాయికి వచ్చానని వీరికి సేవ చేయడం నాకు సంతృప్తినిస్తోందని తహశీల్దార్ వెల్లడించారు.ప్రజాసేవ అంటే పథకాలు అమలు చేయడమే కాదు,ప్రజల గుండెల్లో నమ్మకాన్ని నింపడమని



మర్రిగూడ తహసీల్దార్ తన పనితీరుతో చాటిచెబుతున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పలువురు నాయకులు తహశీల్దార్ ను అభినందించి, ఘనంగా సన్మానించారు.ఆర్థిక సాయం అందుకున్న నిరుపేద కుటుంబాలు తహశీల్దార్ శ్రీనివాసు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐతో కలిసి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ భాధ్యత తీసుకోవాలి



**రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.**
**బిజేపి ప్రజా, కార్మిక విధానాలను ఎండగట్టాలని పిలుపు.**
**సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి**

**ధర్మఘంట,జనవరి26, రామగుండం:**
రాష్ట్రంలో రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ తో కలిసి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకోవాలని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సిపిఐ మిత్ర పక్షంగా ఉండి 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ సహకారం వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా సిపిఐ పార్టీకి కాంగ్రెస్ పార్టీ కలిసి పోటీ చేసేందుకు బలమైన డివిజన్ లను సిపిఐ కి కేటాయించాలని ఆయన కాంగ్రెస్ పార్టీని కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ లలో పోటీ చేసేందుకు సిపిఐ అభ్యర్థులకు స్థానిక ఎమ్మెల్యే సహకారం అందించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ ప్రజలకు అవగాహన కల్పించి ఉద్యమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండి పడ్డారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నగర కార్యదర్శి కే.కనకరాజ్ తో పాటు నగర సమితి నాయకులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు


ఫోటో: జెండావిష్కరణ చేస్తున్న జిల్లా అధ్యక్షులు

**జాతీయ జెండాను ఎగురవేసిన అధ్యక్షులు నాగిళ్ల మురళి**

**ధర్మ ఘంట జనవరి 27,**
నల్లగొండ : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ యూనియన్ భవనంలో జిల్లా అధ్యక్షులు నాగిళ్ళ మురళి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం జాతీయ నాయకుల ను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి జే.శేఖర్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహ చారి, విజయకృష్ణ,డి ఐ రాజు,లక్ష్మయ్య,దశరథ,రణదేవ్,ఆంజనేయులు,గోవర్ధనరెడ్డి,భాస్కర్, సత్యనారాయణ,శ్రీనివాస్,జైపాల్,రామకృష్ణ రెడ్డి, రమేష్, రమ్యసుధ, కరుణశ్రీ, లక్ష్మి, సుమలత,రేణుక, రవినాయక్,యశ్వంత్,శ్యామ్,సంధ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ఆగ్రో ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు.



**ధర్మ ఘంట జనవరి 26,సూర్యాపేట :**
సూర్యాపేట ఆగ్రో ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రికెట్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నాగబిక్షం మాట్లాడుతూ సంఘం బలోపేతానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తామని అన్నారు. విజేతలకు సంతోషిమాత ట్రేడర్స్ గణేష్ ట్రేడర్స్ ఆద్వర్యంలో టీ షర్ట్ తో పాటు షీల్డ్ లు అందజేశారు. మొదటి బహుమతిగా కప్పును సాన్వి క్రాప్ సైన్స్ ఎండి నరేష్ ద్వితీయ బహుమతి జాషను అగ్రిటెక్ ఎండి రాజశేఖర్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉపేందర్, బిక్షపతి, జనరల్ సెక్రటరీ ఆజం అలీ, గౌరవ అధ్యక్షులు షేక్ ఖలీల్ అహ్మద్ ఇంకా సభ్యులు పాల్గొన్నారు

## క్రికెటర్లకు పద్మశ్రీ రావడం యువతకు స్ఫూర్తి

**పద్మ అవార్డులకు ఎంపికైన క్రికెటర్లకు ఏసీఏ ప్రెసిడెంట్ , ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు**

భారత క్రికెటర్లకు పద్మశ్రీ రావడంతో దేశవ్యాప్తంగా రాబోవు తరం యువ క్రికెటర్లకు స్ఫూర్తినిస్తుందని ముఖ్యంగా మహిళా క్రికెటర్ కూడా పద్మశ్రీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం పట్ల రాబోవు రోజుల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు తల్లిదండ్రులు ముందుకు వస్తారని ఇది ఒక మంచి శుభ పరిణామం అని విజయవాడ ఎంపీ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని చిన్ని అన్నారు క్రీడా రంగంలో తమ దైన ముద్ర వేసుకుని అత్యున్నత ప్రతిభ కనబర్చి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ శ్రీ అవార్డులకు ఎంపికైన క్రికెటర్ రోహిత్ శర్మకు, ఇండియా వుమెన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్లకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా విభాగంలో దేశానికి విశేష సేవలు అందించిన ప్రతిభావంతులను కేంద్ర ప్రభుత్వం గౌరవించడం గర్వకారణమంటూ క్రికెటర్లు రోహిత్ శర్మ, హర్మన్ ప్రీత్ కౌర్ల ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరుపున అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తనదైన బ్యాటింగ్ శైలితో హిట్ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న రోహిత్ శర్మ, ఇండియన్ టీమ్ కెప్టెన్ గానూ భారత క్రికెట్ పై బలమైన ముద్ర వేశాడని కొనియాడారు. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోనే ఇండియన్ వుమెన్స్ క్రికెట్ టీమ్ విశ్వవిజేత నిలిచిందని ప్రశంసించారు. ఇలాంటి ప్రతిభ గల క్రికెట్ ప్లేయర్స్ కు పద్మశ్రీ అవార్డులు వరించటం ఎంతో సంతోషంగా వుందన్నారు. నాయకత్వం, నిరంతర ప్రతిభ, క్రీడల ద్వారా యువతకు స్ఫూర్తినిచ్చినందుకు ఈ గౌరవం సముచితమన్నారు. భవిష్యత్తులో కూడా భారత క్రీడా రంగం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏసీఏ ప్రెసిడెంట్ ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి





**ధర్మ ఘంట జనవరి 26,సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**
సూర్యాపేట మున్సిపల్ వాటర్ సప్లయర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ డీఈ సత్యారావు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంత రెడ్డి, డీఈ సత్యారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యత, సోదరభావమనే ఆదర్శాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీఓ సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య,ఆ సంఘ అధ్యక్షులు సయ్యద్ సమ్మి, ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు, కోశాధికారి పతాని శ్రీను, నాగమణి, దుర్గమ్మ, సంధ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టకోల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో





**ఘనంగా 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ధర్మ ఘంట జనవరి 26,సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**
జిల్లా కేంద్రంలో సోమవారం మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టకోల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కండేయ పద్మశాలి సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మార్కండేయ పద్మశాలి సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కదారి భిక్షం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు పెండెం కృష్ణ హాజరై మాట్లాడారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, అనంతరం 1950 జనవరి 26 తారీఖున సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర్య భారత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని చెప్పారు. భారత రాజ్యాంగం అమలులో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజేంద్రప్రసాద్ వంటి ఎందరో మహనీయులు కృషి చేశారని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని, పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు పద్మశాలి సంఘం నాయకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట వీరయ్య, మిట్ట కోల కోటయ్య,కలిశెట్టి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వరకాల శ్రీనివాస్, మిట్టకోల రవి, మిట్టకోల ఉపేందర్, గంజి రవి, దేవరశెట్టి ప్రభాకర్, గంజి సైదేశ్, కేతం వెంకటేశ్వర్లు, కేతం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**జాతీయ జెండాను ఎగురవేసిన ఎస్ ఈ వెంకటేశ్వర్లు**

**ధర్మ ఘంట జనవరి 26, నల్లగొండ:**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ ఈ అయితగోని వెంకటేశ్వర్లు గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే చాలా గొప్పదని అన్నారు.దేశంలోని ప్రజలంతా కష్టపడి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.అందరం కలిసి రాజ్యాంగ ఫలాలను అందుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ టెక్నికల్ రాజు నాయక్, ఏడి నవీద్ అలీ,1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ చెట్ల వెంకటయ్య,విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు..



**జాతీయ జెండా ఆవిష్కరించిన అసోసియేషన్అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్..**



**ధర్మ ఘంట జనవరి 26,సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర పోరాట యోధులను స్మరించుకున్నారు.అనంతరం అనారోగ్యంతో మరణించిన మట్టయ్య చారి కుటుంబసభ్యులకు 1లక్ష ముప్పై వేల రూపాయలు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ సభ్యులంతా ఐక్యంగా ఉండే తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ మన్నే సింహాద్రి, కోశాధికారి బుర్లే మధుసూదన్,గుణగంటి రాములు,అంతటి రాములు, జిల్లేపల్లి శ్రీనివాస్,అంతటి జానీ, వెన్న నరేష్ రెడ్డి,అంతటి కృష్ణ, కెక్కిరేణి శేఖర్ తదితరులు ఉన్నారు.

## బిజినెస్

### మధ్యప్రాచ్యానికి మారిన భారత చమురు కొనుగోళ్లు



భారత్ ముడి చమురు కొనుగోలు విధానాల్లో మార్పులు చేస్తోంది. అమెరికా ఆంక్షల కారణంగా రష్యా చమురు కొనుగోలు క్లిష్టంగా మారిన నేపథ్యంలో భారత్ ఇప్పుడు సురక్షితమైన వనరులను ఎంచుకుంటోంది. రియల్ టైమ్ అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ డేటా ప్రకారం, రష్యన్ ముడి చమురు దిగుమతి జనవరి మొదటి మూడు వారాల్లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది, ఇది గత నెలలో సగటున 1.21 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. 2025 మధ్యలో 2 మిలియన్ బ్యారెళ్లతో పోలిస్తే దిగుమతులు గణనీయంగా తగ్గాయి. ఈ క్రమంలో భారత్ ఇరాక్, సౌదీ అరేబియా వంటి మధ్యప్రాచ్య దేశాల నుంచి ఎక్కువ చమురును కొనుగోలు చేయడం ప్రారంభించింది. ఇరాక్ ఇప్పుడు రష్యా మాదిరిగానే దాదాపు అదే మొత్తంలో చమురును సరఫరా చేస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియా ఎగుమతులు కూడా బాగా పెరిగాయి. 2022 నుంచి చౌక ధరల కారణంగా రష్యా భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా మారినప్పటికీ, ఇటీవలి ఆంక్షలు షిప్పింగ్, బీమా, చెల్లింపులను మరింత క్లిష్టతరం చేశాయి. దీని కారణంగా, భారత శుద్ధి సంస్థలు రష్యన్ చమురును కొనుగోలు చేయడంలో ఎక్కువ జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి.

### త్వరలో యాపిల్ డిజిటల్ చెల్లింపుల సేవలు ప్రారంభం




డిజిటల్ చెల్లింపులకు సంబంధించి భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ప్రధానంగా యూపీఐ లాంటి డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ కారణంగా లావాదేవీలు అత్యంత సులభంగా, త్వరగా జరుగుతున్నాయి. అయితే, ఈ విభాగంలో దేశీయంగా ఇప్పటికీ గూగుల్, మెటా, అమెజాన్ లాంటి గ్లోబల్ కంపెనీలు, ఫోన్‌పే, పేటీఎమ్, భారత్‌పే లాంటి దేశీయ చెల్లింపుల యాప్‌ల హవా జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో గ్లోబల్ టెక్ దిగ్గజం, ఐఫోన్ బ్రాండ్‌కు చెందిన యాపిల్ కూడా భారత డిజిటల్ చెల్లింపుల మార్కెట్లోకి అడుగుపెట్టాలని భావిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తరహాలోనే ఇతర కంపెనీల కంటే బాగా ఆలస్యంగా ఇందులోకి ప్రవేశిస్తోంది. ప్రస్తుతానికి యాపిల్ పేని భారత్‌లో ప్రారంభించేందుకు యాపిల్ కంపెనీ బ్యాంకులు, క్రెడిట్ కార్డు కంపెనీలు, ఎన్‌పీసీఐ, ఆర్‌బీఐతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. యాపిల్ పే మొదట డెబిట్, క్రెడిట్ కార్డులకు అనుమతించాలని భావిస్తోంది. ఆ తర్వాత ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత యూపీఐ చెల్లింపులను యాడ్ చేసే అవకాశం ఉంది. అన్ని ప్రక్రియలు విజయవంతమైతే ఈ ఏడాది ఆఖరు నాటికి డిజిటల్ చెల్లింపుల సేవలను ప్రారంభించవచ్చని తెలుస్తోంది.

# సంచలన నిర్ణయం.. టీసీఎల్ చేతికి సోనీ టీవీలు!

ఎలక్ట్రానిక్స్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనం వచ్చింది. టీసీఎల్, సోనీ కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. అయితే ఇక సోనీ టీవీలు టీసీఎల్ చేతిలోకి వెళ్లిపోతున్నాయి. అయితే ఈ ఒప్పందం కుదిరినా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనంలో సోనీ గ్రూప్ కార్పొరేషన్ తన టీవీ వ్యాపారాన్ని విభజించాలని ప్రణాళికలు ప్రకటించింది. కంపెనీ తన హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో 51 శాతం వాటాను చైనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ౧అఒ ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు విక్రయిస్తోంది. మిగతా 49 శాతం సోనికి ఉంటుంది. ఈ మైలురాయి ఒప్పందం తర్వాత రెండు కంపెనీలు జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తాయి. ఇది ఏప్రిల్ 2027లో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ఈ చర్య జపనీస్ కంపెనీలు తక్కువ లాభదాయక టెలివిజన్ హార్డ్‌వేర్ విభాగంపై ఆధారపడటంలో మార్పును ప్రతిబింబిస్తుంది. సోనీ ఇప్పుడు తన దృష్టిని సాంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుండి ప్లేస్టేషన్ వంటి అధిక-వృద్ధి, మరింత లాభదాయక విభాగాలకు మారుస్తోంది. భవిష్యత్ టీవీలు 'సోనీ', 'బ్రావియా' బ్రాండింగ్‌ను నిలుపుకుంటాయి. ఈ ఏర్పాటు ప్రపంచ మార్కెట్లో తన బలమైన బ్రాండ్ ఉనికిని కొనసాగించడానికి, టీవీ తయారీకి సంబంధించిన అధిక ఖర్చులు, తక్కువ లాభదాయకత సవాళ్లను తగ్గించడానికి సహాయపడుతుందని సోనీ చెబుతోంది. సోనీ అధ్యక్షుడు, అఖా కిమియో మాకి ప్రకారం, వినియోగదారులకు మరింత మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందించడానికి రెండు కంపెనీల నైపుణ్యాన్ని మిళితం చేయడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమన్నారు. ఈ వ్యూహాత్మక ఒప్పందంలో టిఎన్‌వై ఈ




జాయింట్ వెంచర్‌కు నాయకత్వం వహిస్తుంది. 51% మెజారిటీ వాటాను కలిగి ఉంటుంది. స్థిరమైన వృద్ధికి ఈ భాగస్వామ్యాన్ని బలమైన పునాదిగా ౧అఒ ఛైర్మన్ డు జువాన్ అభివర్ణించారు. ఈ ఒప్పందం సోనీ హార్డ్‌వేర్ ఆధారిత వ్యాపార నమూనా నుండి సాఫ్ట్‌వేర్, సేవల ఆధారిత వ్యాపార నమూనాకు మారడానికి సహాయపడుతుందన్నారు. టీసీఎల్, సోనీ కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముడవుతున్న సోనీ, టీసీఎల్ టెలివిజన్లు అలాగే అమ్మకానికి ఉంటాయి. టీవీ సెగ్మెంట్ నుంచి సోనీ బయటకు వెళ్లిపోవట్లేదు. కానీ నేరుగా ఇకపై ఈ టీవీల వ్యాపారాన్ని సోనీ నిర్వహించదని చెబుతున్నారు. ఈ బాధ్యత టీసీఎల్ చూసుకుంటుంది. అయితే సోనీ బ్రాండ్ ముఖ్యంగా బ్రావియా టీవీలు, హోమ్ ఆడియో ఉత్పత్తులకు కస్టమర్ కేర్ అంతా టీసీఎల్ చూసుకోనున్నట్లు తెలుస్తోంది. టెక్నాలజీ, ఇతరత్రా అంశాల్లో సోనీ మద్దతు టీసీఎల్‌కు ఉంటుందని తెలుస్తోంది.

## యూపీఐ యాప్స్ వాడేటప్పుడు ఈ తప్పులు చేస్తున్నారా..?

యూపీఐ యాప్స్ వాడుతున్నారా..? అందులో లభించే యూపీఐ క్రెడిట్‌ను తెగ వాడేస్తున్నారా..? అయితే మీరు అప్పుల్లో చిక్కుకోవడం గ్యారంటీ. చిన్న షాపుల దగ్గర రూ.10, రూ.20 అని క్రెడిట్‌ను వాడుకుంటే ఆర్థిక భారం పెరుగుతుంది. నెల చివరి నాటికి అది మరింత భారమవుతుంది. ఈ రోజుల్లో ప్రతీఒక్కరూ యూపీఐ యాప్‌లు వాడుతున్నారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్న వారందరి ఫోన్లల్లో యూపీఐ యాప్‌లు ఖచ్చితంగా ఉంటున్నాయి. ప్రస్తుత మార్కెట్లో అనేక యూపీఐ ప్లాట్‌ఫామ్స్ ఉన్నాయి. అనేక కంపెనీలు కొత్తగా మరికొన్ని యాప్స్‌ను తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశంలో యూపీఐ యాప్స్ వాడకం నానాటికి పెరుగుతూనే ఉంది. ప్రతీ ఏడాది రికార్డు స్థాయిలో యూపీఐ ట్రాన్సాక్షన్లు పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం లెక్కలు చెబుతున్నాయి. సెకన్ల వ్యవధిలోనే బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయడం, పేమెంట్స్ చేయడం వంటి సౌకర్యాలు ఉండటంతో బ్యాంకు వినియోగదారులందరూ యూపీఐ యాప్స్ వాడుతున్నారు. బ్యాంకులు స్వయంగా తమ మొబైల్ బ్యాంకింగ్ యాప్స్‌లో యూపీఐ సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నాయి. అయితే యూపీఐ ద్వారా మనం పేమెంట్స్ చేయాలన్నా లేదా వేరే అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా మన అకౌంట్లో డబ్బులు ఉండాలి. కానీ అకౌంట్లో డబ్బులు లేకపోయినా వినియోగదారులు పేమెంట్స్ చేసేందుకు వీలుగా క్రెడిట్ లైన్‌ను జారీ చేస్తున్నాయి యాప్‌లు. అంటే యాప్‌లే అప్పుగా డబ్బులు ఇస్తున్నాయి. చాలామంది ఈ ఫెసిలిటీని వాడుకుంటున్నారు. కొంతమంది వీటికి అలవాటు క్రెడిట్ లైన్‌ను విపరీతంగా ఉపయోగించుకుంటున్నారు. చిన్న చిన్న దుకాణాల వద్ద కాకుండా ఏదైనా అవసరాలకు వీటి ద్వారానే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పేమెంట్ చేస్తున్నారు. ఇలాంటి చిన్న పేమెంట్స్ వల్ల నెల చివరి నాటికి ఆర్థిక భారం పెరుగుతుంది. దీంతో దీని వల్ల అప్పుల ఊబిలోకి వెళ్లే అవకాశముందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ లైన్‌ను ఎక్కువగా వాడుకోవద్దని హెచ్చరిస్తున్నారు.




# ఇండియా-పాక్ మ్యాచ్ లేనట్లేనా.. టీ20 వరల్డ్ కప్‌ను పాకిస్తాన్ బహిష్కరిస్తుందా?

టీ20 వరల్డ్ కప్ 2026లో పాల్గొనే అంశంపై పాకిస్తాన్ ఇంకా అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఐసీసీ హెచ్చరించిన తర్వాత కూడా పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) వైఖరిలో మార్పు రానట్లు కనిపిస్తోంది. టోర్నీలో పాల్గొనే అంశంపై ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తోంది. టోర్నీ నుంచి బంగ్లాదేశ్‌ను ఐసీసీ తొలగించి, ఆ స్తానంలో స్కాట్లాండ్‌కు అవకాశం కల్పించింది. దీంతో బంగ్లాకు మద్దతుగా తాము కూడా టోర్నీలో పాల్గొనే అంశంపై ఆలోచిస్తామని, తమ ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా నడుచుకుంటామని పాక్ ఐసీసీకి తెలిపింది.

దీనికి స్పందించిన ఐసీసీ.. టోర్నీలో పాల్గొనకుంటే పాక్‌పై తీవ్ర ఆంక్షలు విధిస్తామని హెచ్చరించింది. దీంతో స్పందించిన పాక్.. టీ20 జట్టును ప్రకటించింది. ఇక.. టోర్నీలో పాక్ గ్యారెంటీగా ఆడుతుందని అంతా అనుకుంటుండగా.. ఇక్కడే మెలిక పెట్టింది. తాము జట్టును మాత్రమే ప్రకటించామని.. దానర్థం టోర్నీలో తప్పకుండా ఆడుతామని కాదని పాక్ క్రికెట్ వర్గాలు అంటున్నాయి. ఈ విషయంలో పాకిస్తాన్ రెండు ఆప్షన్లు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకటి.. బంగ్లాకు మద్దతుగా టోర్నీని పూర్తిగా బహిష్కరించడం. రెండోది ఇండియాతో జరిగే మ్యాచును మాత్రమే బహిష్కరించడం. ఈ రెండిట్లో ఏదో ఒకటి చేయాలని చూస్తోంది. మరోవైపు టోర్నీలో పాల్గొనడంపై అక్కడి ప్రభుత్వ అనుమతి కోసం పాక్ జట్టు ఎదురుచూస్తోంది. పాక్ ప్రభుత్వం సూచిస్తే టోర్నీని వీడేందుకు పాక్ సిద్ధంగా ఉంది. ఇండియాలో టోర్నీ జరుగుతుండటమే బంగ్లా, పాక్ ఒత్తిడికి కారణం. ఇప్పటికే పాకిస్తాన్ ఆడే మ్యాచుల్ని శ్రీలంకలో నిర్వహించనుండగా.. తాము కూడా ఇండియాకు రాలేమని, తమకు కూడా మరో వేదిక కావాలని బంగ్లా డిమాండ్ చేసింది. కానీ, దీనికి ఐసీసీ ఒప్పుకోకుండా.. స్కాట్లాండ్‌ను రంగంలోకి దించింది. ఇండియా-పాక్ మధ్య ఫిబ్రవరి 15న శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరగనుంది.



### అండర్-19 క్రికెట్‌లో ఆణిముత్యం.. మరో హార్దిక్ పాండ్యా అవుతాడా?



జింబాబ్వే వేదికగా అండర్-19 వరల్డ్‌కప్ టోర్నమెంట్-2026లో భారత యువ జట్టు వరుస విజయాలతో జోరు మీద ఉంది. తొలి మ్యాచ్‌లో అమెరికా జట్టును ఆరు వికెట్ల తేడాతో ఓడించిన ఆయుశ్ మాత్రే సేన.. తదుపరి బంగ్లాదేశ్‌పై 18 పరుగుల తేడాతో గెలిచింది.

చివరగా శనివారం నాటి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడ్డ యువ భారత్.. డీఎల్ఎస్ పద్ధతిలో ఏడు వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. తద్వారా హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. కివీస్ యవ జట్టుతో మ్యాచ్‌లో భారత ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీశ్ (=ూ ాూఎఎతీఱంష్ట్ర) కీలక పాత్ర పోషించాడు.

నాలుగు వికెట్లతో సత్తా చాటి

ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్లతో సత్తా చాటి న్యూజిలాండ్ అండర్-19 జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. ఈ నేపథ్యంలో అంబరీశ్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. పద్దెమినిదేళ్ల ఈ కుర్రాడు ఇలాగే అద్భుత ప్రదర్శనలతో ముందుకు సాగితే టీమిండియాకు మరో హార్దిక్ పాండ్యా దొరికినట్లేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మరో హార్దిక్ పాండ్యా అవుతాడా?

హార్దిక్ మాదిరి ఆరో స్థానంలో చక్కగా బ్యాటింగ్ చేయడంతో పాటు.. కొత్త బంతితో బౌలింగ్ చేయగల సత్తా కలిగి ఉండటం ఇందుకు కారణం. తమిళనాడుకు చెందిన ఆర్ఎస్ అంబరీశ్ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్. ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన అతడు.. రైటార్మ్ ఫాస్ట్ మీడియం పేసర్.

**తండ్రి కల నెరవేరుస్తున్న తనయుడు**

కూచ్ బెహర్ ట్రోఫీలో తమిళనాడు కెప్టెన్‌గా వ్యవహరించిన అంబరీశ్.. 33 ఏళ్ల నిరీక్షణ తర్వాత జూనియర్ రెడ్‌బాల్ క్రికెట్‌లో జట్టుకు ట్రోఫీని అందించాడు. అతడి తండ్రి ఆర్. సుకుమార్ కూడా క్రికెటరే. జూనియర్ క్రికెట్‌లో కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. ఆ తర్వాత రైల్వేస్ జట్టుకు మారిన సుకుమార్ సీనియర్ జట్టులో చోటు సంపాదించలేకపోయాడు.

## స్పోర్ట్స్

### పొట్టి సిరీస్‌కు దూరమైన తిలక్.. ప్రపంచకప్ లోపు సుందర్ కోలుకునేనా!



టీ20 ప్రపంచకప్ సన్నాహక సిరీస్‌ను హ్యాట్రిక్ విజయాలతో కైవసం చేసుకున్న భారత జట్టుకు షాకింగ్ న్యూస్. సర్జరీ కారణంగా తొలి మూడు మ్యాచ్‌లకు దూరమైన తిలక్ వర్మ తిలక్ వర్మ ఇంకా ఫిట్‌నెస్ సాధించలేదు. చివరి రెండు మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉంటాడని ఆశించిన టీమిండియాకు నిరాశే మిగిలింది. న్యూజిలాండ్‌తో చివరి రెండు మ్యాచ్‌ల్లో సైతం తిలక్ ఆడడం లేదని సోమవారం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వెల్లడించింది. దాంతో.. ఆసియా కప్ హీరో స్థానంలో స్క్వాడ్‌లోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ టీమ్‌తోనే ఉండనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో గాయపడిన తిలక్ వర్మ జట్టుకు దూరమయ్యాడు. సర్జరీ తర్వాత కోలుకుంటున్న ఆసియా కప్ హీరో పునరాగమనం మరింత ఆలస్యం కానుంది. ' సర్జరీ నుంచి కోలుకున్న తిలక్ వ్యాయామాలు చేస్తున్నాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిపుణుల పర్యవేక్షణలో అతడి రోజురోజుకు మెరుగవుతున్నాడు. అయితే.. మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించేందుకు తిలక్‌కు మరికొంత సమయం పట్టనుంది. కాబట్టి.. అతడు చివరి రెండు టీ20లకు అందుబాటులో ఉండడు. ఫిబ్రవరి 3లోపు పూర్తిస్థాయిలో ఫిట్‌గా మారితే వామప్ మ్యాచ్, ప్రపంచకప్ కోసం భారత స్క్వాడ్‌తో కలుస్తాడు' అని బీసీసీఐ వెల్లడించింది. తిలక్ బదులు మూడో స్థానంలో అవకాశం దక్కించుకున్న ఇషాన్ కిషన్ చెలరేగుతున్నాడు. రాయ్‌పూర్‌లో మెరుపు అర్ధ శతకంతో విరుచుకుపడిన ఈ చిచ్చరపిడుగు.. గువాహటిలో ఉన్నంత సేపు సిక్సర్లతో హోరెత్తించాడు. ఒకవేళ తిలక్ వర్మ ఫిట్‌నెస్ సాధించినా.. ఫామ్ దృష్ట్యా ఇషాన్‌కే వరల్డ్‌కప్‌లో ఆడే అవకాశం దక్కనుందని టాక్. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్వాషింగ్టన్ సుందర్ ఆరోగ్యంపై కూడా అప్‌డేట్ ఇచ్చింది భారత బోర్డు. 'పక్కటెముకల గాయంతో ఇబ్బంది పడుతున్న సుందర్ వైద్యులు సూచన మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆరోగ్యం మెరుగయ్యాక అతడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరుతాడు' అని బీసీసీఐ తెలిపింది. వడోదర వన్డేలో గాయపడిన సుందర్ ఐదు మ్యాచ్‌ల పొట్టి సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో యువకెరటం రవి బిష్ణోయను ఎంపిక చేశారు. తొలి రెండు మ్యాచుల్లో బెంచ్‌కే పరిమితమైన బిష్ణోయ్.. గువాహటిలో చెలరేగాడు. రెండు బిగ్ వికెట్లు తీసిన అతడు 18 పరుగులే ఇచ్చి కివీస్‌ను 153కే కట్టడి చేయడంలో కీలకమయ్యాడు. టీ20 స్క్వాడ్ : సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్(తొలి మూడు టీ20లకు), హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్(వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), రింకూ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రానా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్.

ధర్మఘంట



# కార్తీ ఖైదీ 2 ఆన్ ది వే.. లోకేశ్ కనగరాజ్ అఫీషియల్ అప్‌డేట్..!

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన నెక్ట్స్ చిత్రాన్ని అల్లు అర్జున్‌తో చేస్తున్నట్టు ప్రకటించాడని తెలిసిందే. ఈ చిత్రం రానుంది. కాగా మరోవైపు కార్తీ టైటిల్ రోల్ పోషించిన బ్లాక్ బస్టర్ ఖైదీ చిత్రానికి సీక్వెల్ ఖైదీ 2 అప్‌డేట్ ఇప్పటికే రావాల్సి ఉండగా.. ఈ మూవీ అటకెక్కినట్టేనంటూ ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. మూవీ లవర్స్‌తోపాటు కార్తీ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఖైదీ 2 అఫీషియల్ అప్‌డేట్ వచ్చేసింది. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ ఇటీవలే మీడియాతో చిట్ చాట్ సెషన్‌లో ఖైదీ 2 గురించి క్లారిటీ ఇచ్చేశాడు. ూూ23 తర్వాత చేయబోయే సినిమా ఇదేనని చెప్పాడు. కమల్ హాసన్, రజినీకాంత్‌తో సినిమా చేయాల్సి ఉండగా.. కథ విషయంలో తేడాలు రావడంతో వర్కవుట్ కాలేదు. అంతేకాదు అదే సమయంలో కార్తీ వేరే సినిమాకు కమిట్ మెంట్ ఇవ్వడంతో డేట్స్ కారణంగా ఖైదీ 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సాధ్యం కాలేదన్నాడు. లోకేశ్ కనగరాజ్ అనుకున్న ప్లాన్ ప్రకారం అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ చిత్రం 2027లో సెట్స్‌పైకి వెళ్లనుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు సూర్యతో చేయబోయే స్టాండలోన్ రోలెక్స్ సినిమా కూడా లోకేశ్ కనగరాజ్ లైనప్‌లో ఉంది.



## మంచు మనోజ్ నుంచి మరో పవర్ ఫుల్ ట్రాన్స్‌ఫర్మేషన్.. 'డేవిడ్ రెడ్డి' ఫస్ట్ లుక్‌తో హై వోల్టేజ్ హైప్

'భైరవం', 'మిరాయ్' లాంటి సక్సెస్‌లతో మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చిన మంచు మనోజ్.. ఇప్పుడు కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్ ఖరారైంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ లుక్ పూర్తిగా షాక్ ఇచ్చేలా ఉంది. చేతిలో ఆయుధం, కళ్లలో ప్రతీకారం, ముఖంలో క్రూరత్వండ ఓ భారీ యాక్షన్ సీన్ బ్యాక్‌డ్రాప్‌లో కనిపించిన మనోజ్ ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్‌ను షేర్ చేస్తూ మనోజ్ "ఇది నాలో ఇప్పటివరకూ బయటకు రాని ఒక వైపు. ఎలాంటి కరుణ లేని పాత్ర" అంటూ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చారు. 'డేవిడ్ రెడ్డి' కథ బ్రిటీష్ పాలన కాలంలో జరుగుతుంది. 1897 నుంచి 1922 మధ్య జరిగిన సంఘటనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. హీరో పాత్ర ఫిక్షనల్ అయినప్పటికీ, సామాజిక అణచివేతలు, కుల వివక్ష, బ్రిటీష్ అణచివేతకు ఎదురొడ్డి నిలబడిన ఓ రెబల్ యోధుడి ప్రయాణమే ఈ సినిమా మూలకథ. స్వాతంత్ర్యం అడిగి కాదు.. పోరాడి తెచ్చుకోవాలి అనే సిద్ధాంతంతో ముందుకెళ్లే పాత్రగా మనోజ్ కనిపించనున్నారు. ఈ సినిమాలో మనోజ్ వాడే భారీ బైక్ 'వార్ డాగ్' ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. దాదాపు 700 కేజీల బరువు ఉన్న ఈ బైక్‌తో పాటు, ఆయన చేతిలో ఉండే స్టిక్‌ను 'డెత్ నోట్'గా వర్ణిస్తున్నారు. ఇవే డేవిడ్ రెడ్డి ప్రధాన ఆయుధాలు అని దర్శకుడు వెల్లడించారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మోతుకూరి భరత్, నల్లగంగుళ వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరోయిన్‌గా మరియా నటిస్తున్నారు. తెలుగు తో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సినిమాను రిలీజ్ చేయనున్నారు. చరిత్ర పుస్తకాల్లో కనిపించని కొన్ని దారుణ సంఘటనలు, వాటిని ఎదుర్కొనేందుకు ఒక వ్యక్తి ఎంత తీవ్రంగా పోరాడితే ఎలా ఉంటుందనే అంశాన్ని 'డేవిడ్ రెడ్డి' చూపించనుందని మనోజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఫస్ట్ లుక్‌తోనే ఆ మాటలకు బలం చేకూరింది. మొత్తానికిడ మంచు మనోజ్ కెరీర్‌లోనే మోస్ట్ వైలెంట్, మోస్ట్ ఇంటెన్స్ పాత్రగా 'డేవిడ్ రెడ్డి' నిలవబోతోందన్నది ఫస్ట్ లుక్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది.

# పక్కా విలేజ్ మాస్ అవతార్‌లో తిరువీర్.. ఓ సుకుమారి లుక్ వైరల్

2025లో ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చి మంది సక్సెస్ అందుకున్నాడు తిరువీర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన తిరువీర్ భరత్ భూషణ్ డైరెక్షన్‌లో సినిమాను ప్రకటించాడని తెలిసిందే. ఈ మూవీలో ఐశ్వర్యా రాజేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఓ సుకుమారి టైటిల్‌తో వస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే ఐశ్వర్యా రాజేశ్ స్పిరిటెడ్ దామిని ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతుంది. తాజాగా తిరువీర్ పోషిస్తున్న లుక్‌ను షేర్ చేశారు. ఇందులో యాదగిరి పాత్రలో నటిస్తున్నాడు తిరువీర్. కర్లీ హెయిర్‌తో లుంగీ, బనియన్ మెడలో టవాల్‌తో బ్రష్ వేసుకుని నడుచుకుంటూ వస్తున్న స్టిల్ న్యాచురల్‌గా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ మూవీని గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. ఫన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం నవంబర్ 19 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రానికి భరత్ మాచిరాజు సంగీతం అందిస్తున్నాడు. రజాకార్, పొలిమేర సినిమాలకు పనిచేసిన సీహెచ్ కుశేందర్ సినిమాటోగ్రఫర్ కావడంతో సినిమాపై హైప్ పెరిగిపోతుంది. ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటిదాకా తెలుగు రాష్ట్రాలకే పరిమితమైన తిరువీర్ ఈ సినిమాతో ఇక సౌతిండియాలో మార్కెట్ పెంచుకోబోతున్నాడన్నమాట.



# ఆ మూవీ ఫ్లాప్.. నన్ను చూసి అమ్మ జాలి పడింది



తెలుగు హీరోల్లో విశ్వక్ సేన్ ఒకడు. 'ఈ నగరానికి ఏమైంది?' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు గానీ తర్వాత తర్వాత అనుకున్నంతగా సక్సెస్ అందుకోలేకపోయాడు. గతేడాది రిలీజైన 'లైలా' మూవీతో ఘోరాతీ ఘోరంగా ఫ్లాప్ అయింది. ఇప్పుడు 'ఫంకీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయిపోయాడు. ఈ సందర్భంగా ప్రమోషనల్ ఇంటర్వ్యూ వదిలారు. ఇందులో మాట్లాడిన విశ్వక్.. డైరెక్టర్ అనుదీప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. "ఫంకీ'లో రొమాంటిక్ సీన్స్ పీక్స్‌లో ఉంటాయి. ఎక్స్‌ట్రీమ్ అసలు. అదేంటో గానీ మేం సీన్స్ చేస్తుంటే.. మానిటర్ ముందు కూర్చున్న అనుదీప్ చాలా ఇబ్బందిగా అయిపోయాడు. చెప్పాలంటే బిగుసుకుపోయేవాడు' అని విశ్వక్ సేన్ చెప్పాడు. ఇదే విషయం గురించి హీరోయిన్ కాయదు లోహర్ మాట్లాడుతూ.. రొమాంటిక్ సీన్ జరుగుతుంటే మధ్యలో అనుదీప్ కట్ చెప్పేసేవాడు. మేమే ఎలాగోలా దాన్ని పూర్తి చేసేవాళ్లం అని చెప్పుకొచ్చింది. 'లైలా' ఫ్లాప్ గురించి మాట్లాడిన విశ్వక్ సేన్.. నా ప్రతి సినిమా చూసే అమ్మ, అది యావరేజ్‌గా ఉన్నా తెగ పొగిడేసేది. 'లైలా'కి మాత్రం వింత అనుభవం ఎదురైంది. మూవీ చూసొచ్చిన తర్వాత నన్ను జాలిగా చూసింది అని చెప్పాడు. 'ఫంకీ' విషయానికొస్తే.. మూవీ డైరెక్టర్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. ఫిబ్రవరి 13న థియేటర్లలోకి వస్తోంది.

## ఐటం పాటల ట్రెండ్‌కు బ్రేక్.. రష్మిక మందన్నా పెట్టిన షరతులు ఇప్పుడు హాట్ టాపిక్



ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నా రు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు "హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు" అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు దర్శకులు ఎవరో మాత్రం ఇప్పుడే వెల్లడించలేనని, సరైన సమయంలో తానే చెబుతానని చెప్పిందట. దీంతో రష్మిక ఐటం పాటల విషయంలో స్పష్టమైన హద్దులు పెట్టుకున్నారనే చర్చ మొదలైంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

ధర్మఘంట

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు**

**ధర్మఘంట, జనవరి 26,మానకొండూర్**

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువు లాంటివని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన విలువను పాటించాల్సిన అవసరం ప్రతిపౌరునిపై ఉందన్నారు. అప్పుడు ప్రజల్లో జాతీయ భావం పెంపొందుతుందని, తద్వారా దేశ సమగ్రత మరింత పటిష్టవంతమవుతుందన్నారు. ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, నందగిరి రవీంద్రచారి,ముస్కు ఉపేందర్ రెడ్డి, గోపగోని బస్వాగౌడ్, మానకొండూర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మ్రరి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, బెజ్జంకి దేవస్థానం చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కరివేద సింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రాములు యాదవ్, కొత్త తిరుపతిరెడ్డి, పొన్నాల సంపత్, చింతల లక్ష్మారెడ్డి,సిహెచ్ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మందల బక్కారెడ్డి, బండి మల్లేశం, మ్యాడ తిరుపతిరెడ్డి, నాగిశెట్టి రాజయ్య, ఎండీ ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, తాళ్లపల్లి నరేష్, మాశం రామకృష్ణ, బందెల మహేందర్, రేవెల్లి రాజలింగు, పిట్టల సత్తయ్య, మ్రరి కొమురయ్య, అరుణ్, గట్టు తిరుపతి, పలకల మహేందర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాసరెడ్డి, బైర సంతోష్, పులి సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, గంగ తిరుపతి, చెట్టి రాజు, గాధం స్వామి, రావుల నర్సయ్య, రావుల నర్సయ్య,బొనగం శ్రీనివాస్, బోనగరి అర్జున్,పుర్మ నారాయణ రెడ్డి, కోరుకొప్పుల శ్రీనివాస్,బండిపెల్లి సత్యం, గంగుల అయిలయ్య,చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్,విజయేందర్, తిరుపతిరెడ్డి, నాంపెల్లి తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి,జనగాం రాజయ్య,రమేష్, మహేశ్,షారుఖ్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ - స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో సీనియర్ జర్నలిస్ట్ కవి రచయిత ఫజుల్ రహ్మాన్ యాదిలో సంతాప సభ..




**ధర్మఘంట హుస్నాబాద్**

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్..

పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ప్రముఖ కవి రచయిత అన్నవరం దేవేందర్,హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుపతి , ప్రధాన కార్యదర్శి చల్లా రాజు , స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ ఫజుల్ రహమాన్ కుమారుడు జర్నలిస్ట్ బాబా,ఇతర జర్నలిస్ట్ లు మంత్రి పొన్నం ప్రభాకర్ సీనియర్ జర్నలిస్ట్ ఫజుల్ రెహమాన్ గారికి నివాళులు అర్పిస్తున్న..వారికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్న.. నేను విద్యార్థి నాయకుడిగా అంబఅ అధ్యక్షుడిగా హుస్నాబాద్ వచ్చినప్పుడు పలు అంశాలపై వారితో చర్చించేవాళ్ళం.. ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు నిమ్స్ ఆసుపత్రి డాక్టర్స్ తో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని కోరాను.. కానీ ఆయన క్యాన్సర్ సంబంధిత వ్యాధి తో మన నుండి దూరమయ్యారు.. ఫజుల్ రెహమాన్ లాంటి వారు ఇంకెవరు క్యాన్సర్ బారిన పడకుండా ప్లాస్టిక్ వాడకుండా స్ఫూర్తి సంఘం అవగాహన కల్పించాలి.. ప్లాస్టిక్ వాడకుండా ఉండడానికి హుస్నాబాద్ నియోజకవర్గంలో 280 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.. జర్నలిస్ట్ గా కష్టతరమైన జీవితం అనుభవించారు.. ఆయన హుస్నాబాద్ ప్రాంతంలో కష్టపడి ఆయన హుస్నాబాద్ పబ్లిక్ స్కూల్ స్థాపించారు.. ఆయనతో నాకు అవినవ భావ సంబంధం ఉంది.. వారితో చాలా అంశాలపై చర్చించేవాళ్ళం.. వారు చూపించే మార్గములో సమాజంలో మంచి పేరు తెచ్చుకునే మార్గంలో సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ వారు ఫజుల్ రెహమాన్ పేరు మీద ఒక అవార్డు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్న.. బెస్ట్ జర్నలిస్ట్ గా ఆయన స్మారక అవార్డు ఇవ్వాలి..దానికి సంబంధించిన అమౌంట్ ఫిక్స్ డిపాజిట్ చేస్తా..

అన్నవరం దేవేందర్ ,రవిచంద్ర సీనియర్ జర్నలిస్ట్ లు అవార్డు ను ముందుకు తీసుకోవాలి.. ఆయన విద్యకు ప్రాధాన్యత ఇచ్చేవారు ఆ మార్గంలోనే.. ప్రతిష్ఠాత్మకమైన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ శంకుస్థాపన చేసుకున్నాం.. భవనాల నిర్మాణం కూడా జరుగుతుంది.. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది..పీజీ కాలేజీ వస్తుంది

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీ) ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెండింగ్ డీఏలు, పీఆర్‌సీలను వెంటనే విడుదల చేయాలి:**
**ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డా. జి. నిర్మల**

**ధర్మఘంట, జనవరి 26, హైదరాబాద్ :**

తెలంగాణ ఉద్యోగుల సంఘం (టీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని సంఘ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు డా. జి. నిర్మల జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో ఉద్యోగులు చేస్తున్న సేవలను కొనియాడారు. అదే సమయంలో ఉద్యోగుల దీర్ఘకాలికమైన, న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్‌లో ఉన్న డియర్నెస్ అలవెన్స్ (డిఏ) మరియు పే రివిజన్ కమిషన్ (పిఆర్సి) బకాయిలను ఇక ఆలస్యం చేయకుండా తక్షణమే మంజూరు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిని ఆమె కోరారు. వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులు, ఎర్న్డ్ లీవ్స్ (ఈఎల్ ) మరియు ఇతర సంక్షేమ ప్రయోజనాలను క్రమం తప్పకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి, తమ చట్టబద్ధ హక్కుల సాధన కోసం సమిష్టిగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో (టీ) వైస్ చైర్మన్ గడ్డం బాలస్వామి, వైస్ ప్రెసిడెంట్ ఏ.జె. సునందిని, జిహెచ్ఎంసి హైదరాబాద్ అధ్యక్షుడు కె. మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.కె. రాజు, ఆర్. సుజాత, లక్ష్మీదేవి, కె.టి. చారి గౌతమ్, ఆర్.ఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ. సైదులు, నర్సింగ్ రావు, ఎస్. మహేష్, బి. ముకేష్ తదితర నాయకులు మరియు అనేక మంది సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆయన ప్రజా సంకల్ప పాదయాత్ర సంకల్పం ఆదర్శనీయం

సినీ నిర్మాత బండ్ల గణేష్ ను సన్మానించిన ఎమ్మెస్ రాజు రాయల్ మురళి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం... సామాన్యుల నుండి మేధావుల వరకు అందరూ అక్రమ అరెస్టును ఖండించారు... ప్రముఖ సినీ నిర్మాత పండ్ల గణేష్ తాను ఆనాడే చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ... చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కాంక్షను ఆకాంక్షిస్తూ సంకల్పయాత్ర చేస్తానని శపథం చేశారు... ఇందులో భాగంగానే హైదరాబాద్ నుండి బండ్ల గణేష్ సంకల్ప పాదయాత్ర తిరుమల వరకు నిర్వహిస్తున్నారు... మార్గమధ్యంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు...

## రామగుండం నగరపాలక సంస్థలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**ధర్మఘంట, జనవరి 26,రామగుండం:**



గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగర ప్రజలకు , సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మున్సిపల్ సేవలు అందించడంలో నగర పాలక సంస్థ సిబ్బంది బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి. రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , వివిధ విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మెరుగైన సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంశా పత్రాలు అందజేశారు.

## హజరత్ తాజుద్దీన్ బాబా 165 వ జన్మదిన వేడుకలు..

**ధర్మఘంట, జనవరి 26,రామగుండం :**



హజరత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సప్తగిరి కాలనీలోని తాజుద్దీన్ బాబా ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు, శ్రీ రెడ్డి బాబా ఆదేశానుసారం ఈనెల 27 నుండి 28 తేది వరకు జరగనున్న జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీరెడ్డి తెలిపారు. ఈ జన్మదిన వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వారి సతీమణి మనాలి ఠాగూర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ప్రత్యేక దువ్వ సామూహిక దువ్వ భక్తులకు లంగర్ వితరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు భక్తులు ఈ రెండు రోజుల వేడుకలకు పాల్గొని బాబా వారి దివ్య ఆశీస్సులు పొందాలని మా ఆస్థాన ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో జరిగే ఈ జన్మ దిన వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరుకుంటున్నాం.

## ఆర్.బి.వి.ఆర్.ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు.



**ధర్మఘంట, జనవరి 26, కరీంనగర్:**

ఆర్.బి.వి.ఆర్.ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి ఆవిష్కరించారు.మహనీయుల చిత్రపటాలకు ఘనంగా నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, గన్ను మహేశ్వర రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారం జగన్నాథ రెడ్డి, దాసరి రాంరెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి , కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి, న్యాలకొండ ప్రసన్న కుమార్ రెడ్డి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్.బి.వి.ఆర్.ఆర్ జిల్లా సంఘం మాజీ సభ్యులు మ్యాక మునిందర్ రెడ్డి, నాయకులు కోస్న వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, బి.ఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంటు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.

**ధర్మఘంట, జనవరి 26,**

కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం పార్లమెంట్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, జాతీయ సమైక్యతను, సమగ్రతను పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నవభారత నిర్మాణం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం నాడు మన రాజ్యాంగ విలువలను స్మరించుకుంటూ, పాటిస్తూ ప్రధాని మోడీ నాయకత్వ సారథ్యంలో చేపట్టిన వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారతదేశము విశ్వ గురువుగా అవతరించడం ఖాయమన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, దండు కొమరయ్య, దాడి సుధాకర్, తనకు సాయి, నవీన్ లతోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**ధర్మఘంట, జనవరి 26, కరీంనగర్ :**

రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమైనదని, అభివృద్ధికి నాంది అని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క నిర్విరామ కృషితో, మేధస్సుతో రూపొందించబడిన భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.నేడు మన భారతదేశ రాజ్యాంగం ద్వారానే అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ప్రజాస్వామ్య ఆశయాలను ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని, కులమత బేధాలు లేకుండా సమాన అవకాశాలు కల్పించినటువంటి గొప్పనైనదన్నారు. పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని, శాసన, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలను సక్రమంగా నడిపించేదని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించాలని, దేశ ప్రగతికి చేయూతనివ్వాలని పేర్కొన్నారు.



వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు ప్రతిభ పాటవ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై, సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయని,ఆ పథకాలను ప్రజలకు తెలియపరచడమే కాకుండా విజయవంతంగా అమలైనందుకు సహకారం అందించాలని గుర్తు చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిండముల



యోగి వేమన 17వ శతాబ్దంలో తెలుగు సాహిత్యంలో ప్రముఖ స్థానం సంపాదించిన కవి, సామాజిక విమర్శకుడు.వేమన శతకంలోని ప్రతి పద్యం సరళమైన భాషలో,జన సామాన్యులకు అర్థమయ్యే విధంగా రచించబడ్డాయి.ఆయన పద్యాలు సమాజంలోని మూఢ విశ్వాసాలు, అసమానతలు,మతాచారాలనుతీవ్రంగా మర్శిస్తాయి.ఇందులో ఒక ప్రముఖ పద్యం గురించి మన ప్రస్తుత సమాజం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. "పిండములను జేసి పితరుల దలపోసి కాకులకును బెట్టు గాడ్దెలారా...పియ్యి దినెడు కాకి పితరు డెట్లాయెరా విశ్వదాభిరామ వినురవేమ... "ఈ పద్యం శ్రాద్ధ కర్మలు,పితృ ఆరాధన వంటి ఆచారాలను ప్రశ్నిస్తూ,మూఢత్వాన్ని బట్టిబయలు చేస్తుంది.ఈ పద్యం యొక్క భావాన్ని ఆలోచనాత్మకంగా,విమర్శనాత్మకంగా పరిశీలిస్తే...వేమన పద్యం యొక్క అర్థం,సందర్భం మరియు పూర్తి రూపం మనకు అర్థమవుతుంది."పిండములను జేసి (పిండాలు తయారు చేసి), పితరుల దలపోసి (చనిపోయిన తల్లిదండ్రులను తలచుకుని), కాకులకును బెట్టు గాడ్దెలారా (కాకులకు పెట్టడం ఏమిటి ఓ మూర్ఖులారా?),పియ్యి దినెడు కాకి పితరు డెట్లాయెరా (మలం తినే కాకి పితృడు ఎలా అవుతాడు?) అంటూ హిందూ సమాజంలో ప్రచలితమైన శ్రాద్ధ కర్మల తంతును వేమన నిప్పులాంటి నిజప్రశ్నలు సంధించి,కరుడుగట్టిన సామజిక రుగ్మతను కడిగి పారేశాడు. ఇక్కడ వేమన సమాజ భావ దారిద్ర్యాన్ని విమర్శిస్తున్నాడు.ఈ పద్యం యొక్క భావం ఏమిటంటే..శ్రాద్ధాలలో పితృల ఆత్మలు కాకి రూపంలో వచ్చి పిండాలు తినేవని హిందూ సమాజంలో బలమైన విశ్వాసాన్ని పాదుకొలిపారు. కానీ,వేమన దీనిని ఆనాడే మూఢత్వంగా చూస్తాడు. ఎందుకంటే కాకి సహజంగా మలం తినే జీవి,అది పితృ రూపం ఎలా అవుతుందని ప్రశ్నిస్తాడు.ఈ పద్యం వేమన యొక్క సామాజిక సంస్కరణ దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పాలి.17వ,శతాబ్దంలో ఆంధ్ర సమాజంలో మతాచారాలు, కులవ్యవస్థ, మూఢవిశ్వాసాలు బలంగా ఉండేవని అర్థం చేసుకోవాలి.అందుకే సమాజం నుండి ఇటువంటి ఆచారాలను తుడిచి పెట్టడానికి వేమన హేతుబద్ధతతో ప్రశ్నించాడు.ఇదే కాదు వేమన శతకంలోని ప్రతి పద్యం విమర్శనాత్మక విశ్లేషణతో హేతుబద్ధతతో కూడి, మూఢవిశ్వాసాలపై జనసామాన్యులను ఆలోచింపజేస్తూనే ఉన్నాయి. వేమన పద్యం యొక్క ముఖ్య బలం దాని హేతుబద్ధ దృక్పథం. అతను మతాచారాలను గుడ్డిగా నమ్మకుండా లాజికల్ గా పరిశీలించమని చెబుతాడు.

పితృల ఆత్మలు కాకి రూపంలో వచ్చేవని విశ్వసించడం ఎంతవరకు సహేతుకం? కాకి ఒక సాధారణ పక్షి,అది మలం తినడం సహజం,అది దైవిక రూపం ఎలా అవుతుంది? ఈ ప్రశ్న ద్వారా వేమన సమాజాన్ని మూఢవిశ్వాసాల ఊబిలో కూరుకుపోకుండా మేల్కొల్పుతాడు.ఆధునిక సైన్స్ దృక్పథంలో చూస్తే,ఇటువంటి ఆచారాలు మానసిక సంతృప్తి కోసం మాత్రమే ఉండవచ్చు, కానీ,అవి శాస్త్రీయంగా నిరూపితమైనవి కావు.వేమన ఈ హేతుబద్ధతను 350 సంవత్సరాల ముందే ప్రతిపాదించాడంటే సమాజం పట్ల అతని దార్శనికతను చూపిస్తుంది.కానీ,ఇక్కడ ఒక విమర్శ కూడా ఉంది.అది ఏమిటంటే వేమన యొక్క విమర్శ అత్యంత తీక్షణమైనదిగా భావించడం.అతను"గాడ్దెలారా" (గాడిదలారా) అని సంబోధించడం హిందూ మతాచారాలను విశ్వసిస్తూ అనుసరించేవారిని అవమానకరంగా పోల్చినట్లు చూపుతుంది. ఇది సమాజ సంస్కరణకు సహాయకరమా లేక విభజనకు కారణమా?అని ప్రశ్నించేవారు నాడు,నేడు ఉన్నారు.ఆధునిక సమాజంలో ఇటువంటి తీక్షణ విమర్శలు, మాటలు వివాదాలను రేకెత్తిస్తాయి.అయితే వేమన యుగంలో ఇది అవసరమైనది కావచ్చు.కానీ,ప్రస్తుత సమాజంలో ఇలాంటి విషయాల్లో మరింత సమతుల్య దృక్పథం అవసరం ఉందని అనేక సంఘటనలు రుజువు చేశాయి. ఎందుకంటే మనుషులు వాస్తవాలకంటే మనోభావాలకే పెద్దపీట వేస్తాం కాబట్టి.

### వేమన పద్యం సామాజిక ప్రభావం

ఈ పద్యం సమాజంలోని ఆచారాలు ఎలా శోషణకు దారితీస్తాయో చూపిస్తుంది. శ్రాద్ధాలు చేయడం కోసం పూజారులు,బ్రాహ్మణులు డబ్బు, ఆహారం పొందుతారు.ఇది ఒక ఆర్థిక రాకెట్ లాగా మారవచ్చు. వేమన ఇటువంటి మూఢాచారాలను విమర్శించడం ద్వారా, జనసామాన్యులను స్వతంత్ర ఆలోచనకు ప్రోత్సహిస్తాడు. ఆధునిక సందర్భంలో ఇటువంటి విమర్శలు అంధవిశ్వాస నిర్మూలన ఉద్యమాలకు స్ఫూర్తిగా భావించాలి. భారతదేశంలో రేషనలిస్ట్ ఉద్యమాలు వేమన లాంటి కవులను స్ఫూర్తిగా తీసుకుంటాయి.అయితే,ఒక విమర్శనాత్మక దృక్కోణం ఏమిటంటే,ఆచారాలు సమాజానికి మానసిక ఆధారాన్ని ఇస్తాయని నమ్ముతారు.మరణం తర్వాత శ్రాద్ధాలు చేయడం ద్వారా కుటుంబ సభ్యులు ప్రియమైన వారి నష్టం వల్ల కలిగే తీవ్రమైన బాధను దుఃఖం, విషాదం,శోకంతో తీర్చుకుంటారు.వేమన విమర్శ ఈ భావోద్వేగ సందర్భాన్ని పూర్తిగా తిరస్కరిస్తుంది.ఇది వేమన దృక్పథాన్ని మాత్రమే చూపిస్తుంది కానీ,సార్వత్రికం కాదనేది కొందరి వాదన.

ఆధునిక ప్రసక్తి ఈ పద్యం "పిండములను జేసి పితరుల దలపోసి"అనే వేమన పద్యం ఇప్పటికీ సమాజంలో ప్రసక్తి కలిగి ఉంది.భారతదేశంలో జ్యోతిష్యం,టానిక్ మాంత్రికుల వంటి మూఢవిశ్వాసాలు ఇంకా ఉన్నాయి.కాబట్టి వేమన లాంటి విమర్శలు ఎడ్యుకేషన్,సైన్స్ ప్రమోషన్కు సహాయపడతాయి. కానీ,సమతుల్యత అవసరం ఉంది.సంస్కృతిని పూర్తిగా తిరస్కరించకుండా,హేతుబద్ధంగా సంస్కరించడం మంచిది. వేమన పద్యం మూఢాచారాలపై ఒక శక్తివంతమైన విమర్శ,అది హేతుబద్ధతను ప్రోత్సహిస్తుంది, సమాజ సంస్కరణకు మార్గం చూపుతుంది.అయితే,దాని తీక్షణత కొన్ని సందర్భాల్లో విభజనకు కారణమవుతుంది. ఆధునిక సమాజంలో వేమన బోధనలను సమతుల్యంగా అనుసరించడం ద్వారా,మూఢ విశ్వాసాల నుండి విముక్తి పొందవచ్చు.వేమన లాంటి కవులు మనకు ఆలోచనా స్వాతంత్ర్యాన్ని ఇస్తారు.అది మనమెలా సమాజం కోసం ఉపయోగించుకోవాలి అనేది మనపై ఆధారపడి ఉంటుంది.

**గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.**

## 77వ గణతంత్ర దినోత్సవానికి అర్థవంతమైన కానుక



**ఎం.పి.యు.పి.ఎస్ కప్పహాడ్ పాఠశాల విద్యార్థులకు జంగిలి ప్రశాంత్ రూ.10,000/- విరాళం**

**ధర్మఘంట, జనవరి 26, ఇబ్రహీంపట్నం :**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాభివృద్ధే లక్ష్యంగా ఎం.పి.యు.పి.ఎస్ కప్పహాడ్ పాఠశాల విద్యార్థులకు స్థానిక యువ నాయకుడు ఉస్మానియా డీకార్డియో జంగిలి ప్రశాంత్ రూ.10,000/- విలువైన చెక్కును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జంగిలి ప్రశాంత్ మాట్లాడుతూ, పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్య అత్యంత కీలకమని, వారి భవిష్యత్తు ఉన్నతంగా ఎదగాలంటే సమాజం మొత్తం కలిసి సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ విరాళం ద్వారా విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సామగ్రి సమకూర్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని విద్యా, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు జంగిలి మహేష్, జంగిలి లింగం, జంగిలి దయాకర్, జంగిలి జీవన్, బుద్ధుల ప్రవీణ్, చతల్ల ప్రవీణ్, జంగిలి విజయ్ పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు అంకితం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి మనసులను ఆకట్టుకుంది.

## ఖనికి చెందిన పేద విద్యార్థికి విహెచ్ఆర్ ఫౌండేషన్



## ద్వారా ల్యాప్ టాప్ అందచేత..

**మంచిగా చదువుకో బిడ్డ ఏదైనా ఆపద ఉంటే హరీష్ రెడ్డి ఆదుకుంటడు**

**రాబోయే రోజుల్లో రామగుండంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ టవర్ ఏర్పాటుకు సహకరిస్తాం కెటిఆర్.**


**ధర్మఘంట, జనవరి 26,రామగుండం :**

రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని చౌరస్తాకు చెందిన మేకల రవి సుమన్ తండ్రి మేకల రేడియం శ్రీనివాస్ కుమారుడు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో బిఏ హానర్స్ ఇన్ మాస్ మీడియా కమ్యూనికేషన్లో విద్యను అభ్యసిస్తున్నాడు విద్యలో భాగమైన ల్యాప్ టాప్ అవసరం ఉండగా తన చదువులో ల్యాప్ టాప్ లేక ఇబ్బందులు పడుతున్నారని, విషయం తెలుసుకున్న రామగుండము నియోజకవర్గం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, వ్యాల్ల హరీష్ రెడ్డి సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో రవి సుమన్ కు కేటీ రామన్న చేతులమీదుగా ల్యాప్ టాప్ అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేదల పక్షపాతిగా, నిరుపేదలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు వివిధ వర్గాలకు చెందిన ఆపదలో ఉన్నవారికి అండగా వివిధ రకాలుగా హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో యువతకు ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు అలాగే రవి సుమన్ మంచిగా చదువుకొని ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలువాలని ఇలాంటి పేదవారిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని హరీష్ రెడ్డికి సూచించారు. రవి సుమన్ కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నీం బాను, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ

## 77వ గణతంత్ర దినోత్సవం - మనం ఎటు సాగుతున్నాం?

**ధర్మఘంట, జనవరి 26, హైదరాబాద్ :**






భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సందర్భంగా, ఇది గర్వించదగిన సందర్భమే కాకుండా ఆత్మపరిశీలన చేసుకునే అవసరాన్ని కూడా గుర్తుచేస్తోంది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వాన్ని హామీ ఇస్తుంది. అయితే, ఈ విలువలు వాస్తవ జీవితంలో ఎంతవరకు అమలవుతున్నాయన్నది ఆలోచించాల్సిన విషయం. నేటి సమాజంలో ఇంకా వివక్ష కొనసాగుతోంది. ముఖ్యంగా అల్పసంఖ్యాక వర్గాలు, పేదలు అన్యాయానికి గురవుతున్నారు. ప్రజాస్వామ్యానికి పునాదైన సమానత్వం చాలాసార్లు మాటలకే పరిమితమవుతోంది. నిరుద్యోగం పెరుగుతుండటంతో యువతలో నిరాశ పెరుగుతోంది. మరోవైపు, మహిళల భద్రత ఇప్పటికీ ప్రధాన సమస్యగానే ఉంది. భయం, అసురక్షిత భావన కారణంగా వారి స్వేచ్ఛ మరియు గౌరవం పరిమితం అవుతున్నాయి. మన నాయకులు రాజ్యాంగం పేరుతో ప్రమాణం చేస్తారు. కానీ ఆ ప్రమాణం వారి పాలనలోనూ, నిర్ణయాల్లోనూ స్పష్టంగా కనిపించాలి. రాజ్యాంగం కేవలం ఆచార గ్రంథంగా కాకుండా, ప్రజలకు న్యాయం చేసే మార్గదర్శకంగా ఉండాలి. 1947లో స్వాతంత్ర్యం పొందినప్పుడు భారతదేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. అదే సమయంలో రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం యూరప్ దేశాలు కూడా పునర్నిర్మాణ దశలోకి ప్రవేశించాయి. జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలు విద్య, పరిశ్రమలు మరియు బలమైన సంస్థల ద్వారా వేగంగా అభివృద్ధి చెందాయి. నేడు ఆ దేశాలు ఉన్నత మానవాభివృద్ధి సూచికను సాధించాయి. భారతదేశం మాత్రం ఇంకా పేదరికం, అసమానతలు, నిరుద్యోగంతో పోరాడుతుండటం అభివృద్ధి సమానంగా జరగలేదని సూచిస్తోంది. అదేవిధంగా జపాన్, ఇజ్రాయెల్ వంటి దేశాలు క్రమశిక్షణ, సాంకేతిక పురోగతి మరియు జాతీయ ఐక్యత ద్వారా ముందుకు సాగాయి. నేడు అవి ప్రపంచ అభివృద్ధి పట్టికల్లో ముందున్నాయి. ఈ పోలికలు మన స్థితిని తిరిగి పరిశీలించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. భారత స్వాతంత్ర్యం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. వారు కలలుగన్న భారతదేశం ఐక్యత, సోదరభావం మరియు గౌరవంతో కూడిన దేశం. కానీ నేడు సమాజంలో ద్వేషం, విభజన పెరుగుతున్నాయి. ఇది దేశ భవిష్యత్తుకు మంచిది కాదు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, ప్రేమ సూత్రాలు నేటికీ ప్రాసంగికమే. కానీ నేడు సహనం తగ్గి, అసహనం పెరుగుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకే పరిమితం కాకూడదు. ఇది మన పౌర బాధ్యతలను గుర్తు చేసే రోజు కావాలి. దేశ అభివృద్ధి బాధ్యత ప్రభుత్వానిదే కాకుండా ప్రతి పౌరునిదీ. పరస్పర గౌరవం, మహిళల భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం - ఇవన్నీ మన అందరి బాధ్యతలు. రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నిజమైన గౌరవం లభిస్తుంది. ద్వేషం స్థానంలో ప్రేమను, విభజన స్థానంలో ఐక్యతను పెంపొందిస్తే, భారతదేశం నిజమైన అర్థంలో ఒక ఆదర్శ ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తుంది.

**ప్రభుదాస్ గండమళ్ల**
ఇండియన్ గ్రీన్ గ్యాస్ ఎక్విప్‌మెంట్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ మరియు ప్రపంచ బ్యాంకు సివిల్ సొసైటీ పాలసీ ఫోరమ్ సభ్యుడు, వాషింగ్టన్ డి.సి, అమెరికా.
9441464767 ; 9390381267

**ప్రభుదాస్ గండమళ్ల**
**ఇండియన్ గ్రీన్ గ్యాస్ ఎక్విప్‌మెంట్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ మరియు ప్రపంచ బ్యాంకు సివిల్ సొసైటీ పాలసీ ఫోరమ్ సభ్యుడు, వాషింగ్టన్ డి.సి, అమెరికా.**
**9441464767 ; 9390381267**

# టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ధర్మఘంట, జనవరి 26,**

కరీంనగర్ టి ఎన్జీవోల భవన్ లో జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,అలాగే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి టీఎన్జీవోల ఘన సన్మానం అభినందనలు, శుభాకాంక్షలు,తెలిపారు దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ, తెలంగాణ ఎన్జీవోల సంఘం (టీఎన్జీవోలు) ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరాయి పాలనను అంతమొందించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరోచితంగా పోరాడి రక్తాన్ని చిందించిన మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనకు లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వమని తెలిపారు. ఈ విలువలను గౌరవించుకుంటూ మన హక్కులను అనుభవించడమే కాకుండా, బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా టీఎన్జీవోలు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమానికి, అలాగే పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరై జాతీయ పతాకానికి వందన సమర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పాల్గొని, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో విశిష్ట గౌరవం దక్కించుకున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ పూలగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులు మరియు సిబ్బంది సమిష్టి కృషి వల్లనే ఈ అవార్డు సాధ్యమైందని పేర్కొని అందరినీ అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు,కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి,రాగి శ్రీనివాస్, మడిపల్లి కాళీచరణ్, నరసింహారావు, అరవింద్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్, ఏవి రాజేశ్వరరావు, రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్, కామ సతీష్, సుమంత్ రావు, నాగరాజు, వాస్తవికు శ్రీమాన్ రెడ్డి, శారద, సబితా, లత, శైలజ, హరి ప్రియ.నాలుగో తరగతి ఉద్యోగుల సంఘంఅధ్యక్షకార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, శ్రీనివాసరావు, నగేష్ గౌడ్, లవ కుమార్, నాగుల అనిల్, పవన్, వెంకట్ రెడ్డి, అస్గర్, కమలాకర్, పూర్ణచందర్ రెడ్డి, కరుణాకర్ తదితర ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.హైలైట్

రాష్ట్రస్థాయిలో విశిష్ట అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ కరీంనగర్ జిల్లాకు ఘన కీర్తి, ఖ్యాతి తీసుకువస్తున్నారని టీఎన్జీవోల అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. ప్రజాబంధు, దీన బంధు, సహృదయులు, గొప్ప మానవతావాది,





బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిగా ఆమె సేవలు ఆదర్శనీయమని కొనియాడుతూ టీఎన్జీవోల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ధర్మఘంట

# పార్టీకి నమ్మక ద్రోహం చేసిన వారికీ గుణపాఠం తప్పదు.. కాంగ్రెస్ వచ్చాక అభివృద్ధి శూన్యం

**భీమ్‌గల్ గడ్డపై మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే**
**గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి పని జరగలేదు..**
**కేసీఆర్ హయాంలోనే రూ. 200 కోట్లతో భీమ్‌గల్ రూపురేఖలు మార్చాం**
**భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన స్థానిక నాయకులు వేముల భాస్కర్ మరియు అనుచరులు**

**ధర్మ ఘంట నిజామాబాద్ జనవరి 26:**

నమ్మి పదవులు ఇస్తే అనుభవించి, ఇప్పుడు కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భీమ్‌గల్‌లో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం వేల్పూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో భీమ్‌గల్ మున్సిపాలిటీ కి చెందిన స్థానిక నాయకులు వేముల భాస్కర్ మరియు వారి మిత్ర బృందం, యువకులు సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ప్రశాంత్ రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... కొందరు స్వలాభం కోసం పార్టీని వీడి, తన గుండె మీద తన్ని వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం, ధర్మం ఎప్పటికైనా గెలుస్తుందని అన్నారు,ఈ రోజు పార్టీలో చేరిన వేముల భాస్కర్ తనకు సొంత తమ్ముడి లాంటి వాడని భీమ్‌గల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులు బ్రహ్మాండమైన మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.తాము అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజల కోసం మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రి పనులను ఈ



ప్రభుత్వం గత రెండేళ్లలో ఒక్క రూపాయి పని కూడా చేయకుండా ఆపేసిందని మండిపడ్డారు. అదే కేసీఆర్ గారు ఉండి ఉంటే ఈపాటికి పనులు పూర్తయి ప్రజలకు వైద్యం అందేదని అన్నారు. అలాగే రూ. 6 కోట్లతో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్/నాన్-వెజ్ మార్కెట్ బిల్లులు రాక పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే 80 శాతం రోడ్ల పనులు పూర్తి చేశామని, మిగిలిన పనుల కోసం మంజూరు చేసిన రూ. 10 కోట్లను ఈ ప్రభుత్వం కావాలని రెండేళ్లు తొక్కిపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని హడావిడిగా ఆ పనులకే మళ్ళీ శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దయతో, కేటీఆర్ సహకారంతో దాదాపు రూ. 200 కోట్లు వెచ్చించి భీమ్‌గల్ రూపురేఖలు మార్చామని ప్రశాంత్ రెడ్డి వివరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి దీటుగా మెయిన్ రోడ్లలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, ఒకప్పుడు దారుణంగా ఉన్న భీంగల్ పట్టణంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ను అభివృద్ధి చేశామన్నారు. బిందెడు నీళ్లకోసం గల్లీల్లో పొట్లాడుకున్న మా అక్కచెల్లల్ల కష్టాలు చూసి మిషన్ భగీరథ ద్వారా రూ. 30 కోట్లతో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చి ఆడబిడ్డ




కష్టాలు తీర్చమన్నారు.మూతపడ్డ ఆర్టీసీ బస్ డిపోను మా ప్రభుత్వంలో పునరుద్ధరణ చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్ళీ మూసేసిందని ఎమ్మెల్యే అన్నారు.భీంగల్ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం లింబాద్రి గుట్ట ఆలయానికి సుమారు 3 కోట్లతో 4 లైన్ల బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, గిరి ప్రదక్షిణ రోడ్డు అభివృద్ధి చేశామన్నారు.ప్రభుత్వం మారాక ఆగిపోయిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భీమ్‌గల్‌లో కచ్చితంగా గులాబీ జెండా ఎగురుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు










**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**

**ధర్మ ఘంట నిజామాబాద్, జనవరి 26 :**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.

అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం, హౌసింగ్, డీఆర్డీఏ, ట్రాన్స్ కో, పౌర సరఫరాలు, వైద్యారోగ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ,, 108, 102 అంబులెన్స్ లు, మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్, హెచ్ ఐ వీ ఎయిడ్స్ తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. విస్డమ్ హైస్కూల్ విద్యార్థులు తల్లీ భారతి వందనం గేయంపై, వసుధ హైస్కూల్ చిన్నారులు శంభాజీ మహరాజ్ శౌర్య పరాక్రమం గురించి, విజయ్ హైస్కూల్ పాఠశాలకు చెందిన బాలబాలికలు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాల్సిన ప్రాముఖ్యత గురించి చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. డిచ్ పల్లి మానవతా సదన్ విద్యార్థిని విద్యార్థులు ఒకే శృతిలో డప్పు వాయిస్తూ తమ కళా నైపుణ్యాన్ని చాటారు. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్, సీ.పీ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో...

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**ధర్మఘంట జనవరి 26 :**

కరీంనగర్ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. "ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు" రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో



అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.
కలెక్టరేట్ లో కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ




చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ధర్మ ఘంట జనవరి26 మెట్ పల్లి:.**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు.తదనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాంలో మిన్నంటిన 77వ గణతంత్ర వేడుకలు

**తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.**

**ధర్మఘంట,జనవరి 26,రామగుండం :**



అంతార్గం మండల కేంద్రంలో తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆద్వర్యం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు మొదటగా హెడ్ క్వార్టర్ లో గల తహసీల్దార్ కార్యాలయం లో పోలీసు వందనం స్వీకరించి జెండా ఎగురవేసి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలు పెన్నులు , స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం టీ టీ ఎస్ అంతర్గాం హెడ్ క్వార్టర్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రదానోపద్యాయులు అధ్యాపకులు మండల స్థాయి అధికారులు ఉద్యోగులు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు టిటిఎస్ అంతర్గాం సర్పంచ్ రవికుమార్ లతో కలిసి వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది.ఉత్సాహంగా సాగిన ఆటల పోటీలు తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బందికి, మరియు స్థానిక పత్రిక మిత్రులకి ఆటల పోటీలు నిర్వహించారు కేవలం అధికారిక వేడుకలకే పరిమితం కాకుండా, కార్యాలయ సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపేందుకు తహసిల్దార్ రవీందర్ పటేల్ ప్రత్యేకంగా ఆటల పోటీలను నిర్వహించారు. సిబ్బంది అందరూ పని ఒత్తిడిని మర్చిపోయి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు తహసిల్దార్ స్వయంగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలలో నిరంతరం నిమగ్నమయ్యే సిబ్బందికి మానసిక ఉల్లాసం అవసరమని, క్రీడలు ఐక్యతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా తహసిల్దార్ పేర్కొన్నారు.భారత రాజ్యాంగ గొప్పతనాన్ని ,ప్రతి పౌరుడు తమ బాధ్యతలను గుర్తించాలని రవీందర్ పటేల్ పిలుపునిచ్చారు.ఆ తర్వాత గోలివాడ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది ఆ తర్వాత కార్యాలయ సిబ్బందితో కలిసి శ్రీ రాముని గుండాలు పుణ్యక్షేత్రమును దర్శించి స్వామివారి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమాలలో అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ త్రివేణి, గిర్దవర్ల రమేష్, శ్రీమాన్ , ఎం పి ఎస్ శైలజ , సర్వేయర్ లలిత, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జి పి ఓ లు శంకర్, శ్రీనివాస్, రాజ్ కుమార్, సుమలత, పుష్పలత, వినోద , మరియు కార్యాలయ సిబ్బంది హనుమంతు , ఓదెలు, అంజన్న , మరియు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బహుజన యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు!





**న్యూస్ /తిరుమలగిరి(సాగర్)**

మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుజన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకను అనుముల అంజి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.తిరుమలగిరి గ్రామ అభివృద్ధికి పాటుపడి, గ్రామ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రతి సంవత్సరం వారి చేత జెండా ఆవిష్కరణ చేయించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా బహుజన బిడ్డ అయిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రము అనంతరం దేశ సార్వాబౌమధికారాన్ని సమ సమాజనిర్మాణానికి అణగారిన వర్గాల అభివృద్ధి సబ్బండా వర్గాల ప్రయోజనాలు సమాన అవకాశలు లిఖించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం రచించి అమోదించిన రోజు ఇదని అందరం రాజ్యాంగాన్ని అందరం గౌరవించుకోవాల్సిన అవసరం బాధ్యత మనందరి బాధ్యతనిడాక్టర్ ఎతీ అంబేద్కర్ ఆశయ సాధనలో మనమందరంముందుండాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో వీజూా శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు, ాఖ సుభాని, పిట్టల కృష్ణ, రాపోలు సోమయ్య, కొచర్ల కోటేష్, ఇరిగి గోపి., దేవస్తానా చేర్మెన్ నాగిరెడ్డి, దార కృష్ణయ్య, మిట్టపల్లి శివ కుమార్, చింతమళ్ళ వెంకటయ్య, జూపల్లి గోపి, పాతనబోయిన భాస్కర్, గుంటోజు వాసు, నర్సింగ్ వెంకన్న, ంని అక్రమ్ అనుముల, వెంకటేశ్వర్లు సంపండా కులాల నాయకులు పాల్గొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది


ధర్మఘంట

# ఉత్తమ సేవా పురస్కారం" కు ఎంపికైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆర్ఐఓ తానికొండ వర ప్రసాద రావు కు హృదయపూర్వక అభినందనల వెల్లువ


భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు - 2026
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
ప్రశంసా పత్రము
శ్రీ / శ్రీమతి / కుమారి టి. వర ప్రసాద్ రావు, ఆర్.ఐ.ఓ, నెల్లూరు (ఇంటర్మీడియట్)
2025-26 వ సంవత్సరములో ప్రభుత్వ విధులను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను, వారి విశిష్ట సేవలను గుర్తించి భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రముతో సత్కరించడమైనది.
తేది : 26-01-2026
నెల్లూరు
హిమాన్షు శుక్ల, ఐ.ఏ.యస్.,
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా






**ధర్మఘంట, జనవరి 26, నెల్లూరు :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 77వ, గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే "ఉత్తమ సేవా పురస్కారం" కు ఎంపికైన తానికొండ వర ప్రసాద రావు కి వారి కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, అక్క చెల్లెల్లు, బంధుమిత్రులు, సహఉద్యోగులు హృదయపూర్వక అభినం దనలు తెలియజేస్తున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఐఏఎస్. జిల్లా ఎస్ పి డా. వి. అజిత ఐపీస్ తదితరుల చేతులమీదుగా నేటి 77వ, గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే "ఉత్తమ సేవా పురస్కారాన్ని' ప్రశంసాపత్రాన్ని తానికొండ వర ప్రసాద రావు అందుకున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆర్.ఐ.ఓ (ఇంటర్మీడియట్) గా విధులు నిర్వహిస్తూ అత్యంత నిజాయితీ, క్రమశిక్షణ, విధి నిబద్ధతతో ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన అరుదైన అధికారి వర ప్రసాద రావు. ప్రత్యేకించి పేద మరియు వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అత్యంత ప్రశంసనీయం. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ప్రోత్సహించడం, సరైన మార్గనిర్దేశం చేయడం, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా నిబద్ధతతో కృషి చేయడం, ఇవన్నీ ఆయన సేవాభావానికి స్పష్టమైన నిదర్శనాలు. విధులను కేవలం ఉద్యోగంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ, ప్రభుత్వం - ప్రజల మధ్య నమ్మకానికి ప్రతీకగా నిలిచిన ఆయన సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఉత్తమ సేవా పురస్కారం" " ప్రశంసాపత్రంతో" సత్కరించడం గర్వకారణం. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత తానికొండ వర ప్రసాద రావు మాట్లాడుతూ మన రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి, గ్రామ అభ్యున్నతికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని, త్యాగధనులైన స్వాతంత్ర్య సమరయోధుల్ని స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమానత్వం, సోదరభావాన్ని ఎల్లప్పుడూ కాపాడుదామని, పురస్కారం ఇచ్చి ప్రభుత్వం తన బాధ్యతలను




రెట్టింపు చేసిందని, వారి సేవలలో భాగమై సహకరించిన ప్రతివ్యక్తికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన అన్నదమ్ములు టి. వెంకటేశ్వర రావు, టి. ఫిలిప్ భాస్కర్, టి. బాల సుబ్రహ్మణ్యం, టి. దామోదర రావు, టి. సంపత్ కుమార్, చెల్లెలు టి. శారదతో పాటు మిత్రులు, బంధువులు అందరూ ఈ గౌరవాన్ని పంచుకుంటూ వర ప్రసాద రావు సేవలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. డా. బీఆర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం అనే భావజాలాన్ని పునికి పుచ్చుకొని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రత్యేకించి అణగారిన వర్గాల అభ్యున్నతికి తన సేవలను అంకితం చేస్తున్న వ్యక్తిత్వమే వర ప్రసాద రావు యొక్క ప్రత్యేకత. ఇలాంటి మరెన్నో సేవా పురస్కారాలు అందుకుని, ఇంకెందరో పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. మీ సేవలు స్ఫూర్తిదాయకం మీ ప్రయాణం ఆదర్శనీయం. గణతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం మరింత గర్వకారణం

## ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల పేరుతో వ్యాపారాలను బెదిరిస్తున్న నకిలీలు

**అనుమానాస్పద కాల్స్ లేదా వ్యక్తులు ఎదురైతే సమాచారం ఇవ్వాలి**
**ప్రజల ఆరోగ్యం,ఆహార భద్రత,వ్యాపారుల హక్కుల రక్షణే ఫుడ్ సేఫ్టీ లక్ష్యం**
**అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి**

**ధర్మ ఘంట జనవరి 26,**



నల్గొండ :ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొందరు వ్యక్తులు తాము ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు లేదా ఫుడ్ సేఫ్టీ అథారిటీ అధికారులమని చెప్పుకుంటూ ఆహార వ్యాపారులను బెదిరిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి అన్నారు. శ్రీకాంత్ రెడ్డి,విక్రమ్ నాయుడు,శ్రీనివాస్ నాయక్ అనే పేర్లతో కొందరు నకిలీ వ్యక్తులు జిల్లాలో తిరుగుతూ మోసాలకు పాల్పడుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ విభాగం గుర్తించిందని 8074735461, 7386160150,8886397761 అనే మొబైల్ నంబర్లను ఉపయోగించి ఈ నకిలీ వ్యక్తులు వ్యాపారస్తులను బెదిరించినట్లు తెలుస్తుందన్నారు.ఆహార వ్యాపార సంస్థలకు ఫోన్ చేసి లేదా ప్రత్యక్షంగా వెళ్లి అధికారులమని చెప్పుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందాయని తెలిపారు.మిర్యాలగూడ, నల్గొండ,హాలియా,సూర్యాపేట,కోదాడ,చౌటుప్పల్ తదితర ప్రాంతాల్లో షాప్ సీజ్ చేస్తాం లైసెన్స్ రద్దు చేస్తాం కేసులు నమోదు చేస్తాం అంటూ భయపెట్టే మాటలతో వ్యాపారులను ఒత్తిడికి గురి చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ విధంగా ఫోన్ కాల్స్ చేసి హెచ్చరికలు ఇవ్వడం, బెదిరింపు స్వరంలో మాట్లాడడం లేదా తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పడం అధికారిక విధానం కాదన్నారు.అధికారిక తనిఖీలు ఎప్పుడూ చట్టబద్ధమైన ప్రక్రియ ప్రకారమే,ప్రభుత్వ గుర్తింపు కార్డుతో రాతపూర్వక విధానంలో మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు.

అనుమానాస్పద కాల్స్ లేదా వ్యక్తులు ఎదురైతే వ్యాపారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని సూచించారు.వెంటనే సమీప ఫుడ్ సేఫ్టీ అధికారి, జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయం లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.ప్రజల ఆరోగ్యం, ఆహార భద్రత,వ్యాపారుల హక్కుల రక్షణే ఫుడ్ సేఫ్టీ విభాగం ప్రధాన లక్ష్యమని, నకిలీ వ్యక్తుల మోసాలకు తావు లేకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు చేయూత ఇవ్వడమే వైఆర్పీ ఫౌండేషన్ లక్ష్యం

**సహాయాన్ని గుర్తుపెట్టుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్ష**
**ఫౌండేషన్ డైరెక్టర్ ఎలిశాల శరత్ చంద్ర**


స్కాలర్షిప్ చెక్కులు అందజేస్తున్న ఫౌండేషన్ డైరెక్టర్

**ధర్మ ఘంట జనవరి 26,**

నల్లగొండ : పేద విద్యార్థులకు చేయూత ఇవ్వడమే లక్ష్యంగా వైఆర్పి ఫౌండేషన్ పనిచేస్తుందని ఎలిశాల శరత్ చంద్ర అన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని వైఆర్పి ఫౌండేషన్ కార్యాలయంలో సుమారు 20 మంది మెడిసిన్ చదువుతున్న పేద విద్యార్థులకు 4లక్షల రూపాయల స్కాలర్షిప్ చెక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు.ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఇబ్బందులతో విద్యకు దూరం కాకూడదన్న మహోన్నత లక్ష్యంతో సామాన్య,మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా ఫౌండేషన్ నిలుస్తుందని అన్నారు.ప్రముఖ పారిశ్రామికవేత్తగా అందరికి సుపరిచితుడైన యెలిశాల రవిప్రసాద్ తనవంతు బాధ్యతగా విద్య,ఆధ్యాత్మిక,సామాజిక,పర్యావరణహిత సేవా కార్యక్రమాలతోసమాజాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు.పరులకు ఉపకారం చేసే ఒక మంచి లక్ష్యంతో వై ఆర్ పి.ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందన్నారు. విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలిచి వారిని విద్యారంగంలో ప్రోత్సాహించాలన్న లక్ష్యంతో ఇంటర్మీడియట్,ఇంజనీరింగ్ తో పాటు ఉన్నత విద్యాభ్యాసం కోసం పాఠశాల,కళాశాల ఫీజులను చెల్లించేందుకు బాసటగా నిలుస్తున్నారని తెలిపారు.వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మెడిసిన్,ఇంజనీరింగ్,ఫార్మసీ లాంటి ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న పలువురు విద్యార్థులకు కళాశాల ఫీజులు ల్యాబ్ టాప్ లు,పుస్తకాలు,ఎస్.ఐ.పోలీస్ కానిస్టేబుల్స్ లాంటి పోటీ పరీక్షలు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు శిక్షణలు, ఉచిత కోచింగ్ మెటీరియల్ అందించడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుతూ గత కొన్ని సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ప్రతియేటా సుమారు 20వేల విగ్రహాలను పంపిణీ చేయడం ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం పొందిన ప్రతి ఒక్కరు ఉన్నత స్థానానికి ఎదిగి పేరు ప్రతిష్టలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యామా కవిత దయాకర్, సురేష్,శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఫౌండేషన్ చైర్మన్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**ధర్మఘంట జనవరి 26:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో దేశ భక్తి స్ఫూర్తి వెల్లివిరిసింది.పతాకావిష్కరణ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.సి.పి.ఓ కార్యాలయం కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డిసిపి అడ్మిన్ వెంకటరమణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది మరియు ఇతర పోలీస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సాగర్ సౌండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ధర్మఘంట,జనవరి 26,సూర్యాపేట:**

సూర్యాపేట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ పక్కన సాగర్ సౌండ్స్ వారి సౌజన్యంతో కల్యూరి ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాపు వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ బీరవోలు శేఖర్ రెడ్డి హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ సౌండ్స్ అధినేత కల్యూరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు.ప్రజాస్వామ్యం, సమానత్వం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు శామ్యూల్ జాషువా, సాయి, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట 40వ వార్డ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పోలేబోయిన నరేష్ పిల్లె, కొణతం రాజేష్**

**ధర్మఘంట, జనవరి 26,సూర్యాపేట:**

సూర్యా పేట మున్సిపాలిటీ చంద్రన్న కుంట 40 వ వార్డులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ యూత్ నాయకులు జంపాల సందీప్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగి చెవుల వెంకటయ్య చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పోలేబోయిన నరేష్ పిల్లె హాజరై మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందనీ,ఈ రోజున భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా ప్రకటించబడిందన్నారు. రిపబ్లిక్ డేను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారనీ ఈ రోజున భారతదేశం ఒక స్వతంత్ర, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా ప్రకటించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు కొణతం రాజేష్, పోగుల వెంకన్న, గోలి రాంరెడ్డి, రాజబాబు, లేల సంపత్ కుమార్, బషీర్ భాయ్, సంతు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**ధర్మ ఘంట జనవరి 26,సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ ఆర్ట్స్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మన రాజ్యాంగం మన దేశానికి ప్రాణం. ప్రతి ఒక్కరు దేశ సేవే లక్ష్యంగా జీవించాలని" సూచించారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఆర్టిస్టులు మాన్సూర్, ఖదీర్, వాసు, సత్యం, రాజు, పవన్, శీను, సురేష్, వేణు, అలీ తో పాటు అసోసియేషన్ ఉపాధ్యక్షులు విష్ణు, భాను, ప్రధాన కార్యదర్శి భవాని ఆర్ట్స్, కోశాధికారి మనో ఆర్ట్స్ లు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ముగిసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -1





**యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలంటే**
**క్రమశిక్షణ,అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం॥విద్యా,క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం॥**
**సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్**

**ధర్మ ఘంట జనవరి 26 మర్రిగూడ:**

యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ,అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.నల్లగొండ జిల్లా మండలంలోని అన్ని గ్రామాల నుండి 16 టీములు యరగండ్లపల్లిలో శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -1 ను నిర్వహించారు.సోమవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు.ప్రథమ బహుమతి కింద యరగండ్లపల్లి టీమ్ కు రూ.25 వేలు,ద్వితీయ బహుమతి మర్రిగూడ టీమ్ కు రూ.15 వేలు నగదుతో పాటు ట్రోఫీలను ఆయన అందజేశారు.టోర్నమెంట్లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను,ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంల సంతోష్ మాట్లాడుతూ...యువతను విద్య,క్రీడా రంగాల్లో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నానని గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్స్ అందిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా, ఉద్యోగాల పరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు,నాయకులు,వార్డ్ మెంబెర్స్, ఆర్గనైజర్లు,యువకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకురాలు కు ఘనంగా సన్మానం

**అవార్డు గ్రహీతను అభినందిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు**
**కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న శిల్పా**

**ధర్మ ఘంట జనవరి 26,**





నల్గొండ :గణతంత్రం దినోత్సవం సందర్భంగా హాలీయా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా శిల్పా నాగిరెడ్డి పనిచేస్తూ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ చేతుల మీదుగా అవార్డు పొందిన సందర్భంగా జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ భవనం లో సోమవారం ఇంటర్ విద్యా జాయింట్ యాక్షన్ పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా శాఖ అధికారి దస్రునాయక్,కోమటిరెడ్డి ప్రతీక్ పౌండేషన్ సీఈఓ మారం గోవా రెడ్డి,జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర నాయకులు మందడి నర్సి రెడ్డి,గట్టుపల్లి అశోక్ రెడ్డి. జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ గోన హాజరై వారిని అభినందించారు.